


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 14-06-2020 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 240 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## కరోనా పరిస్థితిపై ప్రధాని మోదీ కీలక సమీక్ష



న్యూఢిల్లీ : దేశంలో కరోనావైరస్ వ్యాప్తి పెరుగుతున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సీనియర్ మంత్రులతో సమీక్ష నిర్వహించారు. శనివారం ఢిల్లీలో నిర్వహించిన ఈ సమావేశంలో హోంమంత్రి అమిత్ షా, ఆరోగ్యశాఖ మంత్రి హర్షవర్ధన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న కరోనావైరస్ వ్యాప్తిపై చర్చించారు. ఐదు రాష్ట్రాల నుంచే అత్యధిక కేసులు నమోదు అవుతున్నాయని ఈ సందర్భంగా ఉన్నతాధికారులు ప్రధాని మోదీకి తెలిపారు. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు టెస్టులు, బెడ్‌ల సంఖ్య పెంచాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ప్రధాని సూచించారు. ఢిల్లీలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని మంత్రులను ఆదేశించారు. దీంతో ఈ నెల 14 (ఆదివారం)న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, లెఫ్టినెంట్ గవర్నర్‌తో హోంమంత్రి అమిషా భేటీ కానున్నారు. కాగా, ఈ నెల 16, 17 వ తేదీల్లో ప్రధాని మోదీ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కోవిడ్, లాక్‌డౌన్ పరిస్థితులపై వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించనున్న విషయం తెలిసిందే.

## జేసీ ప్రభాకర్‌రెడ్డి అరెస్ట్

- పోలీసుల అదుపులో ప్రభాకర్‌రెడ్డి, అతని కుమారుడు అస్మిత్‌రెడ్డి
- జేసీ ప్రభాకర్ రెడ్డికి 14 రోజుల రిమాండ్
- బీఎస్ -3 వాహనాలను, బీఎస్-4 వాహనాలుగా రిజిస్ట్రేషన్ చేయించినట్లు గుర్తించిన పోలీసులు
- ఫేక్ ఎన్‌ఓసీ, ఫేక్ ఇన్సూరెన్స్‌ల కేసుల్లో అరెస్ట్
- నకిలీ రిజిస్ట్రేషన్‌పై జేసీ ట్రావెల్స్‌పై 24 కేసులు



హైదారాబాద్: ఏపీలో టీడీపీ నేతల అరెస్ట్‌ల పర్వం కొనసాగుతోంది. ఒకరి తర్వాత ఒకరిని పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నారు. శంషాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డితో పాటు అతని తనయుడు జేసీ అస్మిత్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ నుంచి తాడిపత్రికి వారిని తరలిస్తు న్నారు. ఇవాళ మధ్యాహ్నం జేసీ ప్రభాకర్‌రెడ్డితో పాటు జేసీ అస్మిత్‌రెడ్డిని కోర్టులో హాజరుపర్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. నకిలీ ఇన్సూరెన్స్‌ల వ్యవహారంలో జేసీ అస్మిత్‌రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు సమాచారం. వాహనాలకు ఇన్సూరెన్స్ చెల్లించకుండానే...చెల్లించినట్లు నకిలీ పత్రాలు సృష్టించారని అస్మిత్‌రెడ్డిపై అభియోగాలు మోపారు. ఇక బీఎస్‌ఈ నుంచి బీఎస్‌ఈ-4గా వాహనాలు మార్చడం, నకిలీ ఎన్‌వోసీలు సృష్టించి ఏపీకి తరలించారని ప్రభాకర్ రెడ్డిపై అభియోగాలు మోపారు. శంషాబాద్ నుంచి ప్రభాకర్‌రెడ్డి, ఆయన తనయుడు అస్మిత్‌రెడ్డిలను అనంతపురం తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. దివాకర్ ట్రావెల్స్ ఫోర్జరీ కేసులో అరెస్టైన జేసీ ప్రభాకర్ రెడ్డి, ఆయన తనయుడు అస్మిత్ రెడ్డికి న్యాయస్థానం 14 రోజుల పాటు రిమాండ్ విధించింది. అనంతరం పోలీసులు వారిద్దరినీ అనంతపురంలోని రెడ్డిపల్లి జైలుకు తరలించారు. అంతకు ముందు ప్రభాకర్ రెడ్డి, అస్మిత్ రెడ్డికి ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి, న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారు. కాగా, బీఎస్-3 వాహనాలను బీఎస్-4గా రిజిస్ట్రేషన్ చేసి

తరువాయి 2లో..

## ఈఎస్ఐ స్కామ్‌లో లోతుగా దర్యాప్తు జరగాలి

### స్పీకర్‌గా తనకు ముందస్తు సమాచరం ఉంది

**ఆంధ్రప్రదేశ్ సభాపతి తమ్మినేని సీతారాం**



విజయవాడ : ఈఎస్ఐ కుంభకోణంలో మందుల కొనుగోలులో అవకతవకలు జరిగాయని ఏసీబీ నిర్ధారించిందని ఆంధ్రప్రదేశ్ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఆధారాలు ఉన్నందునే అచ్చెన్నాయుడిని అరెస్టు చేశారని ఆయన పేర్కొన్నారు. విజయవాడలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అచ్చెన్నాయుడు అరెస్టుపై స్పీకర్‌గా తనకు సమాచారం అందించారని తెలిపారు. ఈఎస్ఐ స్కామ్‌లో లోతుగా దర్యాప్తు జరగాలని, ఈ వ్యవహారంలో ఉన్న వారందరి బండారం బయటపెట్టాలని స్పీకర్ కోరారు. మందుల కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయని ఏసీబీ నిర్ధారించిందన్నారు. అచ్చెన్నాయుడు అరెస్ట్ అనంతరం

తరువాయి 2లో..

## సరిహద్దుల్లో పరిస్థితులు అదుపులోనే ఉన్నాయి

### సైన్యాధిపతి జనరల్ మనోజ్ ముకుంద్ నర్వణే



ఢిల్లీ: భారత-చైనా సరిహద్దుల్లో పరిస్థితులన్నీ అదుపులోనే ఉన్నాయని సైన్యాధిపతి జనరల్ మనోజ్ ముకుంద్ నర్వణే తెలిపారు. చైనాతో స్థానిక స్థాయి కమాండర్లు

తరువాయి 2లో..

## 100 ఏళ్ల క్రికెటర్ కన్నుమూత

వార్త 8లో...

## తప్పు చేస్తే ఎవరైనా వదిలేది లేదు : పేర్ని

వార్త 8లో...

## ఏపీ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించిన పవన్‌కల్యాణ్



అమరావతి: ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ వేలం జాబితా నుంచి పి.వి.కె.నాయుడు మార్కెట్‌ను తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం స్వాగతించదగ్గ పరిణామమని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అన్నారు. "గుంటూరు ల్యాండ్ మార్క్‌గా నిలిచిన పి.వి.కె.నాయుడు మార్కెట్‌ను ప్రజా ఆస్తుల వేలం జాబితా నుంచి తప్పించేందుకు చేసిన పోరాటం ఫలితాన్ని ఇవ్వడం సంతోషదాయకం. దశాబ్దాలుగా ఉన్న ఈ మార్కెట్‌ను వేలంలో అమ్మేస్తారు అనగానే గుంటూరు ప్రజల్లో ఆందోళన నెలకొంది. జనసేన పార్టీ ప్రజల పక్షాన నిలిచి 10 రోజులపాటు నిరసన దీక్షలు చేసి... ఈ మార్కెట్‌ను కాపాడేందుకు పోరాడింది. ఈ మార్కెట్‌ను వేలం నుంచి కాపాడేందుకు పోరాడిన జనసేన శ్రేణులకు అభినందనలు. మిషన్ ఏపీ బిల్డ్ పేరుతో విలువైన ప్రజా ఆస్తులు అమ్మడం అంటే పాలనాపరంగా ప్రణాళిక లేకపోవడమే. గుంటూరు మార్కెట్ విషయంలో ప్రజాభిప్రాయానికి

తరువాయి 2లో..

## ఏపీలో 17 మంది ఐపీఎస్‌ల బదిలీ

అమరావతి: రాష్ట్రంలో 17 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అధికారుల బదిలీకి సంబంధించిన వివరాలు..

- రైల్వే డీజీపీగా ద్వారకా తిరుమలరావు
- విజయవాడ సిటీ పోలీసు కమిషనర్‌గా బి.శ్రీనివాసులు
- ఏడీజీపీ ఆర్గనైజేషన్‌గా ఎన్.బాలసుబ్రమణ్యం
- రోడ్ సేఫ్టీ ఏడీజీపీగా కృపానంద్ త్రిపాఠి ఉజాలా
- ఎస్ఈబీ డైరెక్టర్‌గా పి.హెచ్.డి.రామకృష్ణ
- గుంటూరు అర్బన్ ఎస్పీగా ఆర్.ఎన్.అమ్మిరెడ్డి
- శ్రీకాకుళం ఎస్పీగా అమిత్ బర్దార్
- డీజీపీ ఆఫీస్ అడ్మిన్ ఏఐజీగా బి.ఉదయ్ భాస్కర్
- విశాఖ శాంతిభద్రతల డీసీపీగా ఐశ్వర్య రాస్తోగి

తరువాయి 2లో..

## బురద జల్లేందుకే ఇలాంటి అరెస్టులు

- ప్రజా సంఘాలు, మేధావులు జగన్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఖండించాలి

**తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు**



గుంటూరు: గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న టీడీఎల్పీ ఉప నేత అచ్చెన్నాయుడిని పరామర్శించేందుకు వచ్చిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు పోలీసులు అనుమతి నిరాకరించిన విషయం తెలిసిందే. అచ్చెన్నాయుడిని కలిసేందుకు మేజిస్ట్రేట్ అనుమతి కావాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ చెప్పడంతో చంద్రబాబు ఆస్పత్రి బయటే ఉండిపోయారు. అనుమతి రాకపోవడంతో బయటనుంచే ఆస్పత్రి సూపరింటెండెంట్‌తో అచ్చెన్నాయుడి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జీజీహెచ్ వద్ద చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. "అచ్చెన్నను ఉన్నపళంగా ఇంటినుంచి తీసుకొచ్చారు. ఆయనకు ఇటీవలే శస్త్రచికిత్స జరిగింది. నిన్న పోలీసులు ప్రవర్తించిన తీరు అత్యంత దారుణం. తప్పుడు రికార్డులు సృష్టించి అరెస్టు చేశారు. 35 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన కుటుంబం ఆయనది. పేరున్న కుటుంబంపై బురద జల్లేందుకే ఇలాంటి అరెస్టులు చేస్తున్నారు. ఇలాంటి దుర్మార్గాలు సమాజానికి మంచివి కాదు. వైకాపా అవినీతిపై

తరువాయి 2లో..

## రెమ్‌డెసివిర్ డా. రెడ్డీస్ కీలక ఒప్పందం



హైదరాబాద్: దేశీయ ఫార్మా దిగ్గజం డాక్టర్ రెడ్డీస్ లాబ్స్ అమెరికా ఫార్మా దిగ్గజం గిలియడ్ సైన్సెస్‌తో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. కరోనా వైరస్ కట్టడికి ప్రభావవంతంగా పనిచేస్తున్నట్లుగా భావిస్తున్న యాంటీ వైరల్ డ్రగ్ రెమ్‌డెసివిర్ తయారీ, మార్కెటింగ్‌కి సంబంధించి భాగస్వామ్య ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు గిలియడ్‌తో నాన్-ఎక్స్‌క్లూజివ్ లైసెన్సింగ్

తరువాయి 2లో..

## ఏపీలో కొత్తగా 222 పాజిటివ్ కేసులు

అమరావతి : ఏపీలో కొవిడ్ విజృంభణ కొనసాగుతూనే ఉంది. కేసుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. గడిచిన 24 గంటల్లో 222 మందికి కరోనా సోకినట్లు రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ తాజా బులెటిన్‌లో వెల్లడించింది. వీరిలో రాష్ట్రానికి చెందిన వారు 186 మంది ఉండగా.. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారు మరో 33 మంది ఉన్నారు. విదేశాల నుంచి వచ్చిన మరో ముగ్గురికీ కొవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. దీంతో రాష్ట్రంలో కేసుల సంఖ్య 5858కి చేరింది. రాష్ట్రవ్యాప్తంగా గత 24

తరువాయి 2లో..

## 'నిలకడగానే అచ్చెన్న ఆరోగ్య పరిస్థితి'

**జీజీహెచ్ సూపరింటెండెంట్ సుధాకర్**



గుంటూరు: ఈఎస్ఐ మందుల కొనుగోళ్ల కేసులో అరెస్టయిన టీడీఎల్పీ ఉపనేత, టెక్కలి ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు ఆరోగ్య పరిస్థితిపై గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ సుధాకర్ స్పందించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని స్పష్టం చేశారు. రెండు లేదా మూడు రోజుల్లో గాయం నయమయ్యే అవకాశం ఉందని తెలిపారు. "ఎక్కువసేపు ప్రయాణం వల్ల గాయం కాస్త పెరిగింది. ఇన్‌ఫెక్షన్ పెద్దదైతే మరోసారి ఆపరేషన్ చేయాల్సి రావొచ్చు. అయితే, 90శాతం మేరకు మళ్లీ ఆపరేషన్ అవసరం లేదు. అయితే, ఇప్పుడే చెప్పడం కుదరదు. నొప్పి తగ్గడానికి రెండు, మూడు రోజులు పడుతుంది. పూర్తిగా కోలుకోడానికి కొన్ని రోజులు పట్టొచ్చు" అని సుధాకర్ వివరించారు.

ఈఎస్ఐ కేసులో విజయవాడ అనిశా కోర్టు అచ్చెన్నాయుడికి 14 రోజులపాటు రిమాండ్ విధించిన విషయం తెలిసిందే. అయితే ఆయన అనారోగ్యం దృష్ట్యా ఆసుపత్రిలో చికిత్స అందించాలని ఆదేశించారు. ఈ మేరకు గుంటూరు జీజీహెచ్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు.



# భవిష్యత్తులో అన్ని సదుపాయాలు గ్రామాల్లోనే..

## - రైతు భరోసా పై చర్చాగోష్టిలో వ్యవసాయ కమిషనర్ అరుణ్‌కుమార్



టెక్కలి : - భవిష్యత్తులో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందవలసిన సేవలన్నీ వారి గ్రామాల్లోనే అందించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని వ్యవసాయ శాఖ కమిషనర్ హనుమంత్ అరుణ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం కోటబొమ్మాలి మండలం జియ్యన్న పేట గ్రామంలో రైతులతో ఏర్పాటుచేసిన చర్చాగోష్టి కార్యక్రమంలో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలలో రైతులకు అవసరమైన సహాయ సహకారాలను అందించడానికి ఏటీఎం కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ ఎటిఎం కేంద్రాల ద్వారా రైతులు వారికి అవసరమైన ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, వాటి ధరలు మొదలైన వివరాలు తెలుసుకోవచ్చని వివరించారు. అదేవిధంగా వాటి కొనుగోళ్లకు మార్కెట్ వెళ్లకుండానే ఆర్డర్ చేసుకోవడం ద్వారా మార్కెట్ ధర కంటే తక్కువ ధరకే వ్యవసాయ శాస్త్రవేత్తలు నాణ్యత ను పరిశీలించిన సరకులను 48 గంటల్లో సరఫరా చేయడం జరుగుతుందన్నారు. అందుకు అయ్యే ఖర్చును సచివాలయంలో ఉన్న డిజిటల్ అసిస్టెంట్ లకు జమ చేయాలని సూచించారు. అయితే ముందుగా రైతు భరోసా కేంద్రాలలో సభ్యులుగా చేరటానికి వారి మొబైల్ నెంబర్ తో నమోదు కావాలని కోరారు.

తద్వారా ఆయా రైతులకు ఉన్న భూమి విస్తీర్ణం, పంటల వివరాలు, దిగుబడి లాంటి వివరాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అదేవిధంగా పంట అమ్ముకోవటానికి కొనుగోలు కేంద్రాలకు వెళ్లాల్సిన పని లేకుండా ఆయా గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాలు వద్దనే ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా పశువుల ప్రాధమిక చికిత్స, సంరక్షణకు అవసరమైన సదుపాయాలను కూడా అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. గ్రామ సచివాలయంలో పాడి రైతులకు అవసరమైన సలహాలు సూచనలు అందజేయడానికి పస పశు సంవర్ధక శాఖ సహాయకులు ఉంటారని, అందుబాటులో మందులు కూడా ఉంటాయని తెలిపారు. పంట రుణాలు తీసుకున్న రైతులు రుణం మాత్రం చెల్లిస్తే సరిపోతుందని దానిపై వడ్డీని ప్రభుత్వమే చెల్లిస్తుందని, రైతు భరోసా కింద ప్రతి ఏడాది 13 వేల ఐదు వందల రూపాయలు రైతులకు చెల్లించడంతో పాటు ఈ క్రాఫ్ విధానంలో పంట బీమా ను కూడా ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. రైతు భరోసా కేంద్రాలలో నమోదు కావడంవల్ల రైతులకు శాస్త్రవేత్తలు, మేధావులతో అవగాహన కల్పించడంతో పాటు విజ్ఞానాన్ని అందిస్తామన్నారు. అలాగే రైతు చేసిన కొనుగోలు అమ్మకాలకు నాణ్యమైన వస్తువులు సరఫరా, సక్రమమైన బిల్లింగ్ విధానం ఉండడంవల్ల పంటను నిరంతరం ట్రాక్ చేసే అవకాశం కలుగుతుందన్నారు. ఈ సదవకాశాలను రైతుల సద్వినియోగ పరచుకొని అభివృద్ధి చెందాలని కమిషనర్ సూచించారు. కోటబొమ్మాలి పిఎసిఎస్ అధ్యక్షులు బాడాన మురళి మాట్లాడుతూ ఒరిస్సా రాష్ట్రం నుండి అక్రమ బియ్యం రావడం వల్ల మద్దతు ధరకు ధాన్యం కొనుగోలుకు మిల్లర్లు ముందుకు రావడం లేదని కమిషనర్ దృష్టికి తీసుకురాగా కమిషనర్ స్పందిస్తూ శ్రీకాకుళం విజయనగరం జిల్లాలో ఈ సమస్య ఉందని అయితే ఈ క్రాఫ్ కింద పంట నమోదు చేసుకోవడం వల్ల పంట వివరాలు లభ్యమవుతాయని, దాని ప్రకారం కొనుగోలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. తద్వారా అక్రమ బియ్యం రవాణా అరికట్టడంతో పాటు మిల్లర్లు కూడా అందుబాటులోకి వస్తారని కమిషనర్ తెలిపారు.

ఈ సందర్భంగా పోలవరం గ్రామానికి చెందిన బగాది ఢిల్లీశ్వరరావు రైతులపై గౌరవంతో రైతు భరోసా కేంద్రానికి మూడు సీలింగ్ ఫ్యాన్ లను బహూకరించారు.

పర్యటనలో భాగంగా కమిషనర్ ముందుగా గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు పండించే పంటలు, సమస్యలు, రైతు భరోసా లబ్ధిదారుల వివరాలు, ధాన్యం అమ్మకాలలో ఇబ్బందులు గూర్చి రైతులతో ఆరా తీశారు. అదేవిధంగా రైతు భరోసా కేంద్రం లో ఉన్న కియోస్క్ పనితీరు, దాని వినియోగంలో రైతు నంబాల సూర్యనారాయణకు ఉన్న అవగాహన పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ మిషన్ సభ్యులు గొండు రఘురామ్, వ్యవసాయ శాఖ డిడి రాబర్ట్ పాల్, టెక్కలి, శ్రీకాకుళం వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు బి.వి.తిరుమలరావు, కె.రవి ప్రకాష్, ఉద్యానవన శాఖ సహాయ సంచాలకులు ప్రసాద్ రావు, ఉద్యానవన అధికారి సి. హెచ్. చంద్రశేఖర్, మండల వ్యవసాయ అధికారి గోవిందరావు, వెటర్నరీ డాక్టర్ కె.వెంకటేష్, వెటర్నరీ అసిస్టెంట్ చిరంజీవి, డిజిటల్ అసిస్టెంట్లు, వ్యవసాయ గ్రామ సహాయకులు, తదితరులు , పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికులకు నష్టపరిహారం ఇవ్వాలి



భీమునిపట్నం : కల్లు గీత ఉప కులాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి . బుత్తల. నారాయణ రావు,సొసైటీ ప్రెసిడెంట్ .దేనబోయిన. అప్పారావులు విజయనగరం నియోజక వర్గం . శాసనసభ్యులు . కొలగట్ల వీరభద్రస్వామిని కలిసి లాక్ డౌన్ కాలములో .నష్టపోయిన కల్లు గీత కార్మికులు లుకు నష్టపరిహారం ఇవ్వాలని మరియు.కార్మికులపై పెట్టిన కేసులు ఎత్తి వేయాలని. మరియు కల్లు గీత వృత్తి సమయంలో. ప్రమాదంలో మరణించిన వారికుటుంబాలకు పది లక్షలు రూపాయిలు చెల్లించాలని మరియు కల్లు గీత సామాజిక వర్గం నుండి ఎన్నికయిన కి ఎం ఎల్ ఎ కి ఎక్సైజ్ మంత్రి పదవి కేటాయించాలని కల్లు గీత గీసుకోవడానికి హైబ్రిడ్ మొక్కలు పెంచడానికి . దీనికి కోసము రాష్ట్ర బడ్జెట్ కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర మాదిరిగానే ఆంద్రా రాష్ట్ర నీరా పరిశ్రమలు, తాటి , ఆహార,ఉత్పత్తులు అనుమతులు ఇచ్చి నిధులు కేటాయించాలని కొలగట్ల వీరభద్రస్వామికి వినతి పత్రం అందజేశారు . కొలగట్ల వీరభద్రస్వామి స్పందించి. ముఖ్యమంత్రి దృష్టి కి తీసుకొని వెళతానని హామీ ఇచ్చారు.

కార్యాక్రమంలో కల్లు గీత ఉప కులాల నాయుకులు శ్రీను .కె.తాతారావు. అచ్చి బాబు చుక్క.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ఢీ కొనడంతో వృద్ధుడు మృతి



భీమునిపట్నం : బైక్ ఢీకొనడంతో గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందిన సంఘటన భీమిలి మండలంలోని, బోడమెట్లపాలెం సమీపంలో జరిగింది. భీమిలి పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం విజయనగరం నుంచి విశాఖపట్నం వైపు వెళ్లే హైవే మీద తాజ్ తందూరి హెూటల్ ఎదురుగా, బోడమెట్లపాలెం పంచాయతీ పరిధిలో బైక్ ఢీకొనడంతో గుర్తు తెలియని వృద్ధుడు మృతిచెందినట్లు స్థానికుల సమాచారం ప్రకారం పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. మృతుడు వృద్ధుడు కాగా ఏప్రాంతానికి చెందినవారో తెలియలేదు.

మృతుని వివరాలు తెలిసిన వాళ్ళ బీమునిపట్నం పోలీస్ స్టేషన్ కి 9704813982 నంబర్ ను సంప్రదించాలని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వివరాలు తెలియాల్సి ఉంది.

# శిల్పులకు మోదీ కిట్లు పంపిణీ



గాజువాక: పాతకర్ణవానిపాలెం నూతన రామాలయంలో పనిచేసే శిల్పులకు బీ.జే.పి నాయకుడు కరణంరెడ్డి నరసింగరావు ఆర్థిక సహాయంతో మోదీ కిట్లును గ్రామకమిటీ అధ్యక్షులు సిరసపల్లి అప్పారావు, కే.ఎన్.ఆర్ చేతులమీదుగా శనివారం అందజేసారు. ఈ సందర్భంగా కర్ణంరెడ్డి నర్సింగరావు మాట్లాడుతూ కరోనా నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు విధించిన లాక్ డౌన్ కారణంగా గత 65 రోజులు రామాలయ పనులను నిలిపివేయడంతో ఆలయ శిల్పులు ఆర్థికంగా ఇబ్బందిపడుతున్నారనే విషయం తెలిసింది. దీంతో మన ప్రదాని మోది పిలుపుమేరకు సేవా కార్యక్రమా ల్లో బాగంగా తన తరపున మోదీ కిట్ల రూపంలో 13 రకాల నిత్యవసర సరకులను పంపిణీ చేసామని తెలిపారు. కరోనా పట్ల ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 86వ వార్డు రెడ్ జోన్ పరిసర ప్రాంతాల్లో హైడ్రోక్లోరైడ్ పిచికారి



గాజువాక: కరోనా వైరస్ విజృంభిస్తున్న నేపథ్యంలో కూర్మన్నపాలెంలో కొన్ని కాలనీలను అధికారులు రెడ్ జోన్ ప్రకటించారు. దీంతో రెడ్ జోన్ లో ఉన్న అపార్ట్ మెంట్స్ , వీధులు, డ్రైనేజీలు, కాలువలను దామా ఫౌండేషన్ ఆద్వర్యంలో శనివారం పిచికారి చేయించారు. ఈ సందర్భంగా 86వ వార్డు వైసీపీ కార్పొరేటర్ అభ్యర్ధీ దామా సుబ్బారావు రెడ్ జోన్ లో పర్యటించి స్థానికులకు ఆత్మస్థైర్యం నింపారు. ప్రతీ ఒక్కరూ కారోన పట్ల అవగాహన కల్గి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మెడికల్ బాబు, రాజ్ కుమార్ ఆచార్య, బార్ ప్రసాద్ , మండవ మోహన్ , బార్ సాయి , హరీష్ వర్మ, విజయ్ , అనీష్ తదితరులు పాల్గున్నారు.

## *16న ధర్నాలను జయప్రదం చేయండి ?*




అరకులోయ : సిపిఎం కేంద్ర కమిటీ పిలుపుమేరకు 16న సచివాలయం ముందు చేపట్టనున్న ధర్నాలకు జయప్రదం చేయాలని ముద్రించిన వాల్ పోస్టర్ లను గురువారం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కిలో. సురేంద్ర అరకు వెళ్లి డుంబ్రిగుడ మండలం నాయకులు కె.రామారావు. పోతురాజు ఆవిష్కరించారు. జీవో నెంబర్ మూడు రద్దుపై రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని పోడు పట్టాల. ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు.

## రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

రాజాం : రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పమని డీసీసీబీ అధ్యక్షుడు పాలవలస విక్రాంత్ అన్నారు. రాజాం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాలవలస పద్మావతి, శ్రీనివాసరావు దంపతుల అభినందన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైకాపా కేంద్రపాలక మండలి సభ్యుడు పాలవలస రాజశేఖరం మాట్లాడుతూ...

ఏఎంసీ ఛైర్మన్‌గా ఉత్తమ సేవలు అందించి ప్రభుత్వానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే కంబాల జోగులు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం పద్మావతి, శ్రీనివాసరావు దంపతులను ఘనంగా సన్మానించారు.

మొదటి పేజీ తరువాయి

## ఏపీ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించిన పవన్‌కల్యాణ్

అనుగుణంగా ఎలా నిర్ణయం తీసుకున్నారో అదే విధంగా ఇతర ప్రజా ఆస్తుల విక్రయ నిర్ణయాన్ని కూడా ఉపసంహరించుకోవాలి. సంపద సృష్టి కోసం ఉన్న ఆస్తులు అమ్ముకోవడం సరికాదు. ఆస్తులు అమ్మేసి ఆదాయం పెంచాం అంటే ప్రజలు హర్షించరు. పెట్టుబడులు వచ్చే మార్గాలు అన్వేషించకుండా ఆస్తులు అమ్మితే ప్రయోజనం ఉండదు.'' అని ప్రభుత్వానికి పవన్‌కల్యాణ్ సూచించారు.

## ఏపీలో 17 మంది ఐపీఎస్‌ల బదిలీ

- ఎస్‌ఐబీ ఎస్పీగా అట్టాడా బాబుజీ
- విశాఖ గ్రామీణ ఎస్పీగా బి.కృష్ణారావు
- విజయవాడ రైల్వే ఎస్పీగా సి.హెచ్.విజయారావు
- పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీగా నారాయణ నాయక్
- సీఐడీ ఎస్పీగా నవదీప్ సింగ్ గ్రేవాల్
- గుంటూరు గ్రామీణ ఎస్పీగా విశాల్ గున్నీ
- డీజీపీ ఆఫీసులో రిపోర్టు చేయాల్సిందిగా ఎస్.రంగారెడ్డికి ఆదేశాలు - 'దిశ' ఘటన ప్రత్యేక అధికారిగా ఉన్న దీపికను డీజీపీ కార్యాలయంలో ఏపీఎస్‌పీ ఆరో బెటాలియన్ కమాండెంట్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

## బురద జల్లేందుకే ఇలాంటి అరెస్టులు

శాసనసభలో నిలదీస్తామనే ఇలాంటివి చేస్తున్నారు.

ఇవాళ జేసీ ప్రభాకర్ రెడ్డి, ఆయన కుమారుడు అస్మిత్ రెడ్డిని కూడా అరెస్టు చేశారు. ప్రలోభాలు పెట్టి మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను లాక్కున్నారు. అరెస్టులు చేసి భయభ్రాంతులకు గురి చేయడం అధికార దుర్వినియో గమే అవుతుంది'' అని చంద్రబాబు తెలిపారు.

## రెమ్‌డెసివిర్ డా. రెడ్డీస్ కీలక ఒప్పందం

ఒప్పందంపై డా. రెడ్డీస్ శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. దీని ప్రకారం భారత్ సహా 127 దేశాల్లో రెమ్‌డెసివిర్ రిజిస్ట్రేషన్, తయారీ, మార్కెటింగ్ చేసే వీలు కలుగుతుంది. ఇందుకు సంబంధించిన సాంకేతిక సహకారాన్ని గిలియడ్ సైన్సెస్ డా. రెడ్డీస్‌కు అందిస్తుంది. కాగా దేశీయ ఫార్మా దిగ్గజం డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ లిమిటెడ్, బయోకాన్ ఆర్మ్ సింజీన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, జైడస్ కాడిలా లిమిటెడ్, ఈజిప్టుకు చెందిన ఇవా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ వంటి మరో నాలుగు సంస్థలతో తయారీ లైసెన్సు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు గిలియడ్ సైన్సెస్ తెలిపింది. అమెరికా, ఇండియా సహా మరికొన్ని దేశాల్లో కోవిడ్ -19 చికిత్సలో ప్రయోగత్మక ఔషధంగా భావిస్తున్న రెమ్‌డిసివిర్.. అత్యవసర వినియోగ అధికారాన్ని (ఇయుఎ) పొందిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. ఇదిలా ఉండగా.. దేశీయంగా సిప్లా లిమిటెడ్, జూబిలెంట్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్, హెటెరో డ్రగ్స్ లిమిటెడ్, మైలాన్ సంస్థలో ఇప్పటికే గిలియడ్ సంబంధిత భాగస్వామ్యాలను కుదుర్చుకుంది. పాకిస్తాన్‌కు చెందిన ఫిరోజాన్స్ లాబొరేటరీస్‌తో సహా మొత్తం మొత్తం తొమ్మిది కంపెనీలతో ఈ డ్రగ్ తయారీ ఒప్పందాలను చేసుకుంది. ఈ ఒప్పందం ప్రకారం 127 దేశాలలో పంపిణీ కోసం రెమ్‌డెసివిర్‌ను తయారు చేయడానికి కంపెనీలను అనుమతిస్తుంది. ఉత్పత్తిని మరింత త్వరగా పెంచడానికి , వారి ఉత్పత్తులకు వారి సొంత ధరలను నిర్ణయించడానికి వీలు కల్పిస్తుంది.

# జేసీ ప్రభాకర్‌రెడ్డి అరెస్ట్

అమ్మకాలు సాగించినట్లు తేలడంతో వీరిని పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. నకిలీ పత్రాలు సృష్టించి ఇప్పటివరకు 154 వాహనాలను నాగాలాండ్‌లో రిజిస్ట్రేషన్ చేయించినట్లు పోలీసులు గుర్తించారు. నకిలీ రిజిస్ట్రేషన్లకు సంబంధించి జేసీ ట్రావెల్స్‌పై 24 కేసులు నమోదయ్యాయి.

## ఏపీలో కొత్తగా 222 పాజిటివ్ కేసులు

గంటల్లో 14,477 నమూనాలను పరీక్షించినట్లు వైద్యులు తెలిపారు. కృష్ణా జిల్లాలో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడంతో.. రాష్ట్రంలో కరోనా మృతుల సంఖ్య 82కి చేరినట్లు పేర్కొన్నారు.

## ఈఎస్ఐ స్కామ్‌లో లోతుగా దర్యాప్తు జరగాలి

టీడీపీ నేతలంతా బీసీ పేరుతో నానా రభస చేస్తున్నారని, అసలు నేరాలకు, బీసీలకు సంబంధం ఏంటి? అని తమ్మినేని ప్రశ్నించారు. అచ్చెన్నాయుడు బీసీ అయితే ఆయన చేసిన నేరాన్ని వదిలేయాలా? అని ప్రశ్నించారు. చంద్రబాబు బీసీలను అవమానిస్తున్నారని మండిపడ్డారు. అచ్చెన్న నేరం చేయకపోతే రుజువు చేసుకోవాలన్నారు. అక్రమ సంపాదనను మనీ ల్యాండరింగ్ ద్వారా మళ్లించారని తమ్మినేని ఆరోపించారు. తప్పు చేస్తే భూమిలో దాక్కున్నా అధికారులు అరెస్ట్ చేస్తారని ఉద్ఘాటించారు. అధికారులు గోడలు దూకడం కాదు.. బద్దలు కొట్టైనా సరే వెళ్తారని వ్యాఖ్యానించారు. అచ్చెన్నాయుడు ఏమైనా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారా? అని స్పీకర్ తమ్మినేని.. టీడీపీ నేతలను ప్రశ్నించారు. ఈఎస్ఐ కుంభకోణంలో వందల కోట్లు పక్క దారి మళ్లించారని స్పీకర్ తమ్మినేని విమర్శించారు. అచ్చెన్నాయుడు తప్పు చేస్తే చంద్రబాబు బీసీలందరికీ ఆపాదిస్తున్నారని మండిపడ్డారు. నేరాలకు, బీసీలకు లింకు పెడుతూ రాజకీయాలు చేస్తున్నారని, నేరాలకు, బీసీలకు సంబంధమేంటి అని చంద్రబాబును స్పీకర్ నిలదీశారు.

## సరిహద్దుల్లో పరిస్థితులు అదుపులోనే ఉన్నాయి

జరుపుతున్న చర్చల్ని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామన్నారు. దీని ఫలితంగా గత కొన్ని రోజుల్లో రెండు వైపుల భారీ స్థాయిలో బలగాల ఉపసంహరణ జరిగిందని వెల్లడించారు. చర్చల ద్వారానే ప్రస్తుతం నెలకొన్న సరిహద్దు వివాదాల్ని పరిష్కరించుకుంటామని విశ్వాసం వ్యక్తం చేశారు. డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలిటరీ అకాడమీలో శనివారం జరిగిన సైనికాధికారుల పాసింగ్ ఔట్ పరేడ్‌లో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ విషయాలను వెల్లడించారు.

**నేపాల్‌తో పటిష్ఠ బంధం..**

ఈ సందర్భంగా నేపాల్‌తో ఉన్న సంబంధాల్ని నర్‌వణే గుర్తుచేశారు. ఆ దేశంతో ఎన్నో ఏళ్లుగా భౌగోళిక, సాంస్కృతిక, చారిత్రక సంబంధాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇరు దేశ ప్రజల మధ్య కూడా బలమైన బంధం ఉందని గుర్తుచేశారు. ఉభయ దేశాల మధ్య ప్రస్తుతం ఉన్న పటిష్ఠమైన బంధం భవిష్యత్తులోనూ కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. భారత్‌లోని లిపులేఖ్, కాలాపానీ, లింపియాధురా ప్రాంతాలు ఆ దేశ అంతర్గత భూభాగాలుగా చూపుతూ నేపాల్ ఇటీవల కొత్త మ్యాప్‌ను రూపొందించిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించి రాజ్యాంగ సవరణ బిల్లు నేడు అక్కడి పార్లమెంటు ముందుకు రానుంది. విపక్షాల మద్దతు కూడగట్టడంలో ఆ దేశ ప్రధాని కె.పి.శర్మ ఓలీ విఫలం కావడంతో ఇప్పటికే ఈ ప్రక్రియ ఓసారి వాయిదా పడింది. ఈ తరుణంలో నరవణే ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

**కశ్మీర్‌లో స్థానికులే సహకరిస్తున్నారు..**

అలాగే జమ్మూకశ్మీర్‌లో పరిస్థితులపైనా నర్‌వణే మీడియాతో మాట్లాడారు. గత 10 రోజుల్లో మన బలగాలు అనేక విజయాలు సాధించాయని గుర్తుచేశారు. దాదాపు 15 మందికి పైగా ఉగ్రవాదుల్ని హతం చేశారని తెలిపారు. బలగాల మధ్య సహకారం వల్లే ఇది సాధ్యమైందన్నారు. అలాగే నిఘా వర్గాలకు అందుతున్న ఉగ్రమూకల సమాచారం ఎక్కువగా స్థానిక ప్రజల నుంచే అందుతోందని తెలిపారు. దీన్నిబట్టి అక్కడి పౌరులు ఉగ్రవాదంతో ఏ స్థాయిలో విసిగిపోయారో అర్థమవుతోందన్నారు. పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకోవాలని వారంతా బలంగా కోరుకుంటున్నారని తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయానికి పెద్దపీట : మంత్రి కురసాల

విజయవాడ : ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు తెలిపారు. రాష్ట్రంలో 2742 కేంద్రాల్లో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమలు అమలు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో ఇతర సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు శనివారం (జూమ్) ద్వారా మంత్రి కన్నబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇతర వ్యవసాయ పద్ధతుల కన్నా ప్రకృతి వ్యవసాయంలో అధిక ఉత్పత్తులు, తక్కువ పెట్టుబడి, ఒత్తిడి లేని వ్యవసాయం చేయొచ్చని రైతులతో తెలిపారు. ఈ కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర సాధికార సంస్థ కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్, వ్యవసాయ శాఖ కమిషనర్ అరుణ్ కుమార్,13 జిల్లాల వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్లు, ప్రకృతి వ్యవసాయ రైతులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఒత్తిడి లేని వ్యవసాయం మన నినాదం అవ్వాలని మంత్రి కన్నబాబు రైతులకు సూచించారు. రసాయనాలను పూర్తిగా తగ్గించే దిశగా అడుగులు వేయాలని రైతులకు స్పష్టం చేశారు. పెట్టుబడి తగ్గించి, ఉత్పత్తుల నాణ్యతను పెంచడం తమ ప్రధాన లక్ష్యాలుగా వుండాలని పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయ కార్యాచరణ ప్రణాళికను విడుదల శారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క అధికారి శ్రద్ధగా పని చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

### అఖిల భారత ఇంటక్ ప్రతినిధులు రాజేంద్ర ప్రసాద్ సింగ్ కలాన్‌ల మృతి

# ఇంటక్‌కు తీరని లోటు

## - మంత్రిరాజశేఖర్, భోగవిల్లి నాగభూషణం




గాజువాక: ఆల్ ఇండియా ఇంటక్ జనరల్ కార్యదర్శి రాజేంద్రప్రసాద్ సింగ్, వైస్ ప్రెసిడెంట్ (తమిళనాడు రాష్ట్ర ఇంటక్ ప్రెసిడెంట్ జి.కళాన్ అకాల మృతి ఇంటక్‌కు తీరని లోటుఅని జిల్లా ఇంటక్ అధ్యక్షులు మంత్రిరాజశేఖర్, ప్రధాన కార్యదర్శి భోగవిల్లి నాగభూషణం, ఇంటక్ ప్రతినిధులు సంతాపం తెలియజేసారు. నగరంలోని దొండపర్తి డి.ఆర్.ఎం కార్యాలయంలో శుక్రవారం జరిగి సంతాప సభలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ఆల్ ఇండియా ఇంటక్ ప్రధాన కార్యదర్శి, జార్ఖండ్ రాష్ట్ర ఇంటక్ ప్రెసిడెంట్, ప్రస్తుత బెమో ఎమ్మెల్యే అయిన రాజేంద్రప్రసాద్ సింగ్ మే 24వ తేదీన ఢీల్లీలోని గుర్గావ్ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారని, అలాగే ఆల్ఇండియా ఇంటక్ వైస్ ప్రెసిడెంట్ (తమిళనాడు రాష్ట్ర ఇంటక్ ప్రెసిడెంట్) జి.కళాన్ జూన్,10న తమిళనాడులో తుదిశ్వాస విడిచారని, వారికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియ జేస్తున్నట్లు తెలిపారు.

వారి మృతి ఇంటక్‌కు తీరని లోటు అని ముఖ్యంగా నేవల్ పోర్టు,డాక్‌వర్కర్స్‌కు తీరన నష్టం అని అన్నారు. అఖిల భారత ఇంటక్ అధ్యక్షుడు జి. సంజీవరెడ్డితో చాలా సన్నిహితంగా ఉండేవారని గుర్తు చేసారు. జీవితాంతం పేద ప్రజలకు, కార్మిక వర్గానికి సేవలను అందించిన డైనమిక్ లీడర్స్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇంటక్ ప్రతినిధులు నీరుకొండ రామచంద్రరావు, టీవీ మౌళీశ్వరరావు, జి.గోవిందరావు, హెచ్‌పిసియల్, నావల్‌డాక్‌యార్డు, స్టీల్‌ప్లాంట్ తదితర ఇంటక్ నాయకులు పాల్గొన్నారు.

# దేశంలో శక్తివంతమైన నాయకుడు మోడీ

## మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు




అనకాపల్లి : ప్రపంచ ఆకర్షణ అందిపుచ్చుకున్న ప్రధానమంత్రి మోడీ దేశంలో అత్యంత శక్తివంతమైన నాయకుడని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు. రెండోసారి ప్రధానమంత్రి ఏడాది పూర్తయిన సందర్భంగా విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ నాయకత్వాన్ని ఆమోదించి ఆయనను అత్యధిక మెజారిటీతో రెండోసారి ప్రజలు గెలిపించారన్నారు. యు.పి.ఏతో సహా దానికి నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ అతని శక్తి ముందు నిలవలేకపోయింది అన్నారు.

అంత్యోదయ స్ఫూర్తి కి పూర్తిగా కట్టుబడి లక్షలాది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చేందుకు సత్వరం చర్యలు తీసుకున్నారు. దేశ అభివృద్ధి, ప్రజాసంక్షేమం రెండు పారదర్శకంగా అమలుచేస్తూ 24 గంటలు పని చేస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వం 2014 నుంచి 2019, మోదీ 2020 లో కూడా భారత పేదరిక నిర్మూలన ఇదివరకెన్నడూ రీతిలో అత్యంత వేగంగా కొనసాగుతోందని చెప్పారు. 2019 నాటికి ఆయుష్మాన్ భారత్ పథకం వల్ల 50 కోట్ల మందికి వైద్య సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని గుర్తు చేశారు. 2.5 కోట్ల ఇళ్ ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన కింద 15.74 కోట్ల మంది ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కింద కోట్ల మంది నమోదయ్యారని పేర్కొన్నారు. పెద్దనోట్ల రద్దుతో నల్లధనం వెలికి వచ్చిందని బ్యాంకుల్లో లక్షల కోట్లు అందుబాటులోకి వచ్చాయనారు. అన్ని రకాలైన సమాజిక, ఆర్థిక సంక్షేమ పథకాలు మంచి ఫలితాలను ఇచ్చాయి. సంక్షేమ పథకాలు, బీమా పథకాలు, ఆరోగ్య రక్షణ పథకాల వల్ల జీవన పరిస్థితుల్లో ప్రగతి కనిపించిందనారు. విద్యలో నాణ్యత పెరిగిందని మేకిన్ ఇండియా, పారిశ్రామిక ప్రోత్సాహకాలతో పరిశ్రమలు పెరిగి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెరిగాయని స్పష్టం చేశారు. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేయడానికి అవసరమైన కార్యక్రమాలన్నీ జరుగుతున్నాయని తెలిపారు.

భారతదేశాన్ని అత్యున్నత స్థాయిలో నిలపడమే కాకుండా అభివృద్ధిని చేసేందుకు ప్రధాని మోడీ విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో రానున్నది బిజెపి పాలనే అన్నారు. సమావేశానికి జిల్లా అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి కొణతాల అప్పలరాజు, పట్టణ అధ్యక్షులు కోలపర్తి శ్రీను, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంగుపాం నాగేశ్వరరావు, శంకర్రావు, ఎన్.ఎన్ అప్పారావు, రాష్ట్ర యువ మోర్చా నాయకులు భక్త సాయిరాం, పట్టణ కార్యదర్శి కర్రి రామకృష్ణ, ఎస్సీ మోర్చా సెల్ జిల్లా నాయకులు కొండబాబు, పరమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## 500 లీటర్ల బెల్లం పులుపు ధ్వంసం



విశాఖపట్నం : విశాఖపట్నం జిల్లా, నర్సీపట్నం సబ్ డివిజన్ నక్కపల్లి సర్కిల్‌పాయకరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామ పొలిమేరలో 500 లీటర్ల బెల్లం పులుపును ఎస్సై ఏ.విభీషణ రావు మరియు సిబ్బంది ధ్వంసంచేశారు. కొత్తకోట సర్కిల్, రోలుగుంట స్టేషన్ పరిధిలో సింగరాజు పేట గ్రామ పొలిమేరలో 25 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని, 400 లీటర్ల బెల్లం పులుపు ఎస్సై జి.ఉమామహేశ్వరరావు మరియు సిబ్బంది ధ్వంసం చేశారు.

### వాహన మిత్ర ధరఖాస్తు

# గడువు పొడిగింపు

విశాఖపట్నం : వై యస్. ఆర్ వాహన మిత్ర 2 వ విడత ధరఖాస్తు చేసుకొనేందుకు గడువు తేదీని ఈ నెల 24 వరకు పొడిగించిడం జరిగింది. వై యస్. ఆర్. వాహన మిత్ర లబ్ధిదారులకు రెండవ సంవత్సరం ఆటో /ట్యాక్సీ/మాక్సీ క్యాబు ఓనర్ కమ్ డ్రైవర్లకు ఆర్థిక సహాయం చేసేందుకు గాను మే 31 వరకు ధరఖాస్తులను స్వీకరించి జూన్ 4 వ తేదీన అర్హులైన లబ్ధిదారులకు వారి బ్యాంకు ఖాతాలకు రూ .10,000/- లు జమ చేయడం జరిగింది. 28.05.2020 తేదీ వరకు నూతన, బదిలీ అయిన వాహనాల యజమానులు, ధరఖాస్తు చేసుకోలేకపోయిన వారికి ముఖ్య మంత్రి గారు తెలిపిన రీతిలో మరోసారి అవకాశం కల్పించడం జరిగిందని, జూన్ 24 వరకు గడువు ఉంటుందన్నారు. ధరఖాస్తులను జి. వి.యం. సి పరిధిలో వార్డు సచివాలయంలో వార్డు వాలంటీర్ల వద్ద, గ్రామాలు, మండలాలో అయితే గ్రామ సచివాలయం లో గ్రామ వాలంటీర్లు వద్ద ధరఖాస్తులను ధాఖలు చేసుకోవలెను. ధరఖాస్తులను వార్డు/ గ్రామ వాలంటీర్లు పరిశీలించి ధృవీకరణ తర్వాత, గ్రామ స్థాయిలో యం. పి. డి. ఓ. లు, జి. వి.యం. సి పరిధిలో, మున్సిపల్ కమీషనర్లు ఆమోదం పొందిన పిమ్మట,అర్హత కలిగిన లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ వారి ఆమోదం తరువాత,

జులై 2 ,3 తేదీలలో సి. ఎఫ్. యం. ఎస్ ద్వారా చెల్లింపులు చేసేందుకు సంబంధిత అధికారులచే జారీ చేయబడతాయి. జులై 4 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు అర్హులైన లబ్ధిదారులకు వారి బ్యాంకు ఖాతాలలో రూ.10,000/-లు జమ చేయబడతాయని, అర్హత కలిగి గత సంవత్సరములో కాని , ఈ సంవత్సరం మొదటి విడతలో ఆర్థిక సహాయం పొందని వారందరూ ధరఖాస్తులు చేసుకోవాలని, అర్హత కలిగి ఉంటే తేదీ 4 న చెల్లింపులు జరుగుతాయని తెలియజేయడమైనది.

# ప్రాణత్యాగం తో చిరంజీవులు



గాజువాక: విశాఖ ఉక్కులో 8 సంవత్సరాల క్రితం జరిగిన దుర్ఘటనలో అశువులు బాసిన వారు భావితరానికి ఎల్లవేళలా చిరస్మరణీయులని స్టీల్ గుర్తింపు యూనియన్ అధ్యక్షులు జె. అయోధ్య రామ్ అన్నారు. శనివారం స్టీల్ గుర్తింపు యూనియన్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ టిటిఐ కూడలిలో అమరవీరుల స్థూపం వద్ద వారికి ఘనంగా నివాళులు అర్పించారు.

అనంతరం జరిగిన సమావేశంలో జె. అయోధ్య రామ్ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ పుట్టకే ప్రాణత్యాగాలతో ముడిపడిందని అన్నారు. ఆలనాడు విస్తరణ కోసం జరిగిన నిర్మాణదుర్ఘటనలో 19 మంది అశువులు బాసారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో ప్రమాదాల మధ్య విధులు నిర్వహిస్తున్న వారిపై యాజమాన్యం తగిన విధంగా ప్రమాదనివారణ కోసం ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. అలాగే ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

స్టీల్ గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి వై. టి. దాస్ మాట్లాడుతూ యాజమాన్యం చర్చలతో ప్రమాదాల పై స్పష్టమ్కైన అవగాహన కల్పించాలని ఆయన కోరారు.

ప్రమాదరహితంగా మన ప్లాంట్ అభివృద్ధి కోసం స్టీల్ సిఐటియు గా సహకారంతో ఉంటామని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్టీల్ గుర్తింపు యూనియన్ నాయకులు బి. అప్పారావు, యు. రామస్వామి, డి. సిహెచ్. వెంకటేశ్వర రావు, బి. యన్. మధుసూదన్, కె. సత్యనారాయణ, యన్. శేషగిరి, డి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాలలహక్కుల రక్షణకు, సంక్షేమానికి కృషి చేస్తా

## అధికార్ల కాళిదాసు

మధురవాడ : అఖిల భారత మానవహక్కుల పరిరక్షణ సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యునిగా మహా విశాఖ జీవీఎంసీ 5వవార్డు మధురవాడ,స్వతంత్రనగర్ కు చెందిన ప్రముఖ సంఘసేవకుడు, మానవతావాది,షిరిడి సాయి బాబా ఆలయ ప్రధాన అర్చకులు, అధికార్ల కాళిదాసు ని నియమిస్తూనట్లు మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర విభాగ చైర్మన్ షేక్ సిరాజుద్దీన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందరాబముగా కాళిదాసు మాట్లాడుతూ బాలలుపై అనేక అకృత్యాలు జారుతున్న ఈయని అటువంటి వారిని రక్షణకు అలాగే సంక్షేమానికి కృషి చేస్తానన్నారు, అకుంఠిత దీక్షతో బాలల కోసం మరింత పాటుపడతానని, తాను చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఏపీ స్టేట్ కమిటీ మెంబర్ ఎంపిక చేయడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నేషనల్ జనరల్



సెక్రెటరీ రామచంద్ర నాయుడు,జిల్లా జనరల్ సెక్రెటరీ ఎం.ఎస్.ఎన్ మూర్తి, జిల్లా మహిళా విభాగం అధికారిని వినీలరాణి తదితరులు అభినందించారు..

# 60 మందికి పిపిఈ కిట్లు పంపిణీ



అనకాపల్లి : పట్టణంలో వందపడకల ప్రభుత్వ ఆసుపత్రిలో 60 మందికి పర్సనల్ ప్రొటక్టీవ్ ఎక్యూవ్‌మెంట్ కిట్ల పంపిణీ శనివారం జరిగింది. పలకా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ పిపిఈ కిట్లను శాసన సభ్యులు గుడివాడ అమర్‌నాద్ పంపిణీ చేసారు. అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నిత్యం విధి నిర్వహణలో ఉన్న సిబ్బందికి వీటిని అందజేసారు. కరోనా వైరస్ నేపద్యంలో ఎవరికీ ఈ వ్యాది సోకకుండా, 60 మందికి వీటిని పంపిణీ చేయడం జరిగిందని, ఈ సంద ర్భంగాఅమర్‌నాథ్ తెలిపారు. వీటి వలన సిబ్బంది ధైర్యంగా వైద్య సేవలు అందించేం దుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్య క్రమంలో కడిమిశెట్టిసతీష్, మనోజ్, హర్షిక్, తదితరులు పాల్గొన్నారు.

### అచ్చెన్నాయుడు పై ప్రభుత్వం అక్రమంగా పెట్టిన కేసును బేషరతుగా ఉపసంహరించుకోవాలి



గాజువాక: మాజీ మంత్రి శ్రీ కింజరపు అచ్చం నాయుడు పై ప్రభుత్వం అక్రమంగా పెట్టిన కేసును బేషరతుగా ఉపసంహరించుకోవాలనీ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గాజువాక తెదేపా పార్టీ కార్యాలయంలో ప్రభుత్వం తీరును నిలదీస్తూ అచ్చం నాయుడు గారికి మద్దతుగా "వుయ్ స్టాండ్ విత్ అచ్చెంనాయుడు " అనే వినూత్నమైన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ శాసనసభ సమావేశాల్లో అచ్చం నాయుడు గారిని ఎదుర్కోలేకే ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి వేధిస్తోందని అన్నారు. అచ్చం నాయుడు పైన బలహీన వర్గాల పై దాడి అని , ప్రభుత్వం తన నియంతృత్వ విధానానికి స్వస్తి చెప్పకపోతే రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. అచ్చం నాయుడు గారి అక్రమ అరెస్టును ప్రజాస్వామ్యం వాదులు ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలి అని కోరారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ గంధం శ్రీనివాస్, కాకి గోవిందరెడ్డి, ఎండి రఫీ,పల్లా శ్రీనివాసరావు ,గొర్ల వెంకి నాయుడు, జిల్లా అధికార ప్రతినిధి ప్రసాదుల శ్రీనివాస్, లెనిన్,చట్టి గోపి, బలిరెడ్డి నాగేశ్వరరావు,బొండా జగన్, చెరుకూరి నాగేశ్వరరావు, గంట అబ్బాయి, పులి రమణారెడ్డి, సన్యాసమ్మ ,రెట్టి వాసు ,జయమ్మ, మడగల శ్రీనివాస్, పితాని రాజేష్, మరియు కార్యాలయ కార్యదర్శి పప్పు శంకర్రావు,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటంనకు పాలాభిషేకం



మధురవాడ :కొయ్యూరు మండల పరిషత్ ఏవో మృతి

తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయంలో యాదవులకు రాష్ట్ర ప్రభుత్వం తోలి దర్శనం కల్పించడంతో బొట్ట అప్పలరాజు ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకొన్నారు. మహా విశాఖ జోన్ 1 పరిధి 6 వార్డ్ కొమ్మాది కూడలిలో వున్నా స్వర్గీయ వైస్సార్ విగ్రహాన్నికి పూలమాలతో నివాళ్లర్పించి అనంతరం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి జిల్లా మంత్రి అవంతి ల చిత్రపటంకు పాలాభిషేకం చేసారు.ఈ సందర్భంగా బొట్ట అప్పలరాజు మాట్లాడుతూ అనాదిగా తిరుమలలో తోలి దర్శనం యాదవులకు కల్పించేవారని కానీ దానిని గత ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఇప్పుడు వైసీపీ అధికారంలోకి రాగానే మా మనోభావాలను దృష్టిలో పెట్టుకొని దానిని పునరుద్ధరించడం చాల సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చు రామారావు, దేవర రమణ, హనుమంతరావు, అప్పారావు, అప్పలనాయుడు,శ్రావణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### అపోలో హాస్పిటల్స్ విడుదల చేసిన

# వినూత్నమైన డిజిటల్ హెల్త్ కేర్ సేవలు

విశాఖపట్నం : తమ ఇంటి నుంచి సౌకర్యవంతంగా నిమిషాల వ్యవధి లో అపోలో డాక్టర్లతో వీడియో కన్సల్టేషన్ను పొందు తుండటంతో పాటుగా ఆర్డర్ చేసిన నాలుగు గంటల లోపుగా ఇంటివద్దనే మెడిసన్స్ అందుకుంటున్న భారతదేశంలోని ఏడు నగరాల సరసన విశాఖపట్నం నిలిచింది. అపోలో హాస్పిటల్స్ గ్రూప్ కు చెందిన డిజిటల్ విభాగం అపోలో 24/7 తమ సృజనాత్మక హెల్త్ కేర్ యాప్ అపోలో 24/7ను ఆవిష్కరించింది. అపోలో 24/7 యాప్ లో 7వేల మందికి పైగా డాక్టర్లు 24 గంటలూ లభ్యమవుతారు. అపోలో డాక్టర్ తో వీడియో కన్సల్టేషన్ పొందుతున్న ఏడు భారతీయ నగరాలలో ఒకటిగా నిలిచిన వైజాగ్ తమ ఇంటి నుంచి నిమిషాల వ్యవధిలో డాక్టర్ కన్సల్టేషన్ ను పొందడమే కాదు, మెడిసన్ ఆర్డర్ చేసిన నాలుగు గంటలలో ఇంటి , ముంగిటే మెడిసన్ డెలివరీ తీసుకోవచ్చు. , శ్రీమతి శోభన కామినేని, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్ పర్సన్, అపోలో హాస్పిటల్స్ గ్రూప్, మాట్లాడుతూ "టెలిమెడిసన్ మరియు టెలి కమ్యూనికేషన్ అనేది నూతన ప్రమాణమైన వేళ ఆరోగ్య సంరక్షణ రంగాన్ని సమూలంగా డిజిటల్ గా మార్చడంలో అపోలో 24/7 తోడ్పడనుంది అని అన్నారు.

విజయభాను

## సంపాదకీయం

### శాస్త్ర సాంకేతిక రంగాలలో

శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంత అభివృద్ధి చెందినా మానవాళి ఎదుర్కొనే కొన్ని సమస్యలు మాత్రం అదేవిధంగా పరిష్కారం లేకుండానే ఉండిపోవడం ఆశ్చర్యకరం. ప్రపంచ మంతా ఒక వైరస్‌ను కట్టడి చేయలేక చేతులెత్తేసిన సందర్భమిది. ఇది చాలదన్నట్టు మిడతల దాడి మొదలైంది. మిడతలు ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి పయనించే కొద్దీ భారీ నష్టం సంభవిస్తూ ఉన్నది. గత మూడు దశాబ్దాలలో ఈ స్థాయిలో మిడతల దాడి జరుగడం ఇదే మొదటిసారి. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్రల్లో మిడతలు తీవ్ర నష్టాన్ని కలిగించాయి. అవి మహారాష్ట్రలోని విదర్భలోకి ప్రవేశించాయని తెలియగానే తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఒక కమిటీని వేసి వాటిని కట్టడి చేసేందుకు ఏర్పాట్లు మొదలుపెట్టింది. ఏ సమస్యనైనా దృఢంగా ఎదుర్కొనే తెలంగాణ ప్రభుత్వం పట్ల రైతులకు నమ్మకం ఉన్నది. ఒక రాష్ట్రంగా మనకున్న పరిమితమైన హంగులతో పోలిస్తే మిడతలను ఎదుర్కోవడానికి సిద్ధపడిన తీరు ప్రశంసనీయమే.

మన దేశంలోకి మిడతల దండు ప్రవేశించిన సమయం కొంత ఊరట కలిగిస్తున్నది. ఇప్పటికే యాసంగి పంటకాలం పూర్తయింది. వానకాలం పంట ఇంకా మొదలుకాలేదు. సంతానోత్పత్తికి అనుకూలంగా కొంత ఉష్ణ ప్రాంతమై ఉండి, వానలు కురిసి ఆహారం లభించగలిగితే మిడతల సంఖ్య భారీగా పెరిగిపోతుంది. ఈ సారి రాజస్థాన్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని అంచనా. ఈ నేపథ్యంలో విత్తనాలు వేసే కాలం మిడతలు గుడ్లు పెట్టి, వాటి సంఖ్యను పెంచుకోవడానికి అనుకూలంగా ఉంటుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. మిడతల దండు మళ్ళీ వానకాలం పంటకు చేటు తేవచ్చు. ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏఓ) ఈ వెల్లడించిన సమాచారం గమనార్హమైనది. మిడతల దండు మొదట తూర్పువైపు బీహార్, ఒడిషా వరకు ప్రయాణించి, ఆ తర్వాత జూలై నాటికి మళ్ళీ పశ్చిమాన రాజస్థాన్ వరకు దశలవారీగా రావచ్చు. నైరుతి రుతుపవనాలకు అనుగుణమైన గాలులను బట్టి వాటి ప్రయాణం ఉంటుంది. అందువల్ల ఈ ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి ముందుగానే సిద్ధపడాలి.

ఆఫ్రికా ఖండంలోని ఇథియోపియా, సోమాలియా తదితర దేశాలలో మిడతల సంఖ్య భారీగా పెరుగుతున్నదనేది కొన్ని నెలల ముందే తెలుసు. అక్కడి నుంచి పశ్చిమాసియాలోని యెమన్, ఒమన్ మీదుగా ఇరాన్-పాకిస్థాన్ సరిహద్దుల్లోకి మిడతలు ప్రవేశించాయని, అక్కడ వాటి సంతానోత్పత్తి సాగుతున్నదని హెచ్చరికలు వెలువడ్డాయి. ఆ తర్వాత భారత పాకిస్థాన్ సరిహద్దుల్లోకి కూడా మిడతలు చేరాయని కూడా తెలిసింది. కొన్నినెలల ముందే వీటి పుట్టుక గమనం తెలిసి కూడా అంతర్జాతీయస్థాయిలో సమష్టి కార్యాచరణ చేపట్టలేకపోవడం ఆశ్చర్యకరం.

మిడతల ఉనికిని గుర్తించడానికి ఉపగ్రహ సాంకేతిక పరిజ్ఞానం ఉపయో గపడ్డది. కానీ ఉమ్మడి ప్రయోజనాలపై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేనప్పుడు ఎంత సాంకేతిక అభివృద్ధి జరిగితే మాత్రం ఏమి లాభం! కరోనా వైరస్, మిడతల దాడుల వంటివి విరుచుకుపడినప్పుడైనా మనం ఆత్మపరిశీలన చేసుకుంటే మంచిది.



విజయనగరం మూడు లాంతర్లు జంక్షన్ లో కూల్చిన ప్రదేశంలో కొత్త విగ్రహాలు, సింహాలు ఏర్పాటు

# రాష్ట్రంలో ఉన్మాద పాలన

## మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు




విశాఖపట్నం : విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అచ్చెన్నాయుడు అరెస్టుకు నిరసనగా టీడీపీ నేతలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ నేతలు అచ్చెన్నాయుడు, జేసీ ప్రభాకర్ రెడ్డిల అక్రమ అరెస్టు నిరసనగా ధర్నాకు దిగారు. చేతగాని పాలనను దారి మళ్లించడానికి బీసీ ప్రజాప్రతినిధి పై దాడులా అంటూ పోస్టర్లు ప్రదర్శించారు. ఈ నందర్భంగా మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ జగన్ పరిపాలనలో అభివృద్ధి అనేది లేదని కేవలం కక్షపూరిత చర్యలే ప్రధానంగా ప్రభుత్వం పనిచేస్తోందని విమర్శించారు. ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని,జగన్ ప్రపంచ ఆర్థిక నేరస్థుల లిస్టులో ఉన్నాడని చెప్పారు. ఆర్థిక నేరస్తుడికి అధికారం అప్పగిస్తే ప్రతి ఒక్కరూ నేరగాళ్ల లాగానే కనిపిస్తారని అన్నారు. టెర్రరిస్టును పట్టుకున్నట్లుగా

అన్యాయంగా అక్రమంగా అరెస్టు చేశారన్నారు. ప్రజలు జగన్ నీచ పాలనను చూసి ఛీకొడుతున్నారని అన్నారు. ఒక బందిపోటుని, ఉగ్రవాదిని,టెర్రరిస్టులను అరెస్టు చేసినట్టుగా అచ్చెన్నాయుడుని అరెస్టు చేశారన్నారు. బీసీ కులాలను అణగ తొక్కాలని జగన్మోహనైడ్డి చేస్తున్న కుట్రలను బీసి నాయకులందరూ ఖండించాలని పిలుపునిచ్చారు. దురుద్దేశంతోనే విపక్ష నేతలను ప్రభుత్వం అరెస్ట్ చేయిస్తోం దని అయ్యన్న ఆరోపించారు. ఆపరేషన్ చేసుకున్న వ్యక్తిని దాదాపు పది గంటల పాటు ప్రయాణంలో కుర్చో పెట్టారని, కనీస మానవత్వం కూడా చూపలేదని అయ్యన్న విమర్శించారు. టెర్రరిస్టును పట్టుకున్నట్లుగా అన్యాయంగా అక్రమంగా అరెస్టు చేశారన్నారు. ప్రజలు జగన్ నీచ పాలనను చూసి ఛీకొడుతున్నారని అన్నారు. మరోవైపు

యనమల రామకృష్ణుడుపై పెళ్లికి వెళ్లారని కేసు పెట్టడం దారుణమన్నారు. జగన్మోహన్ రెడ్డి గెలుపు వెనుక మోడీ ఉన్నారని బండారు అన్నారు. జగన్మోహ రెడ్డి పెద్ద క్రిమినల్ అని తెలిసీ టీడీపీపై కక్షతోనే మోడీ జగన్మోహన్ రెడ్డిని గెలిపించారన్నారు. ఏసీబీ దారుణంగా దిగజారిందని బండారు విమర్శలు గుప్పించారు.ఎంఎస్ఏ గణబాబు మాట్లాడుతూ బీసీలకు అండగా నిలిచిన అచ్చెన్నాయుడిని అరెస్ట్ చేసి అసెంబ్లీలో ఆయన వాదన వినపడకుండా చేసారని విమర్శించారు. బీసీలకు సింహ స్వప్నంగా నిలిచిన అచ్చం నాయుడు మీద అక్రమ కేసులు పెట్టడం సమంజసం కాదని, అచ్చెన్నాయుడు బెదిరిస్తే బెదిరే రకం కాదనిగణబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ అర్బన్ జిల్లా అధ్యక్షుడు,విశాఖ దక్షిణ శాసనసభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్,విశాఖ తూర్పు శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణబాబు,విశాఖ పశ్చిమ శాసనసభ్యుడు పివిజిఆర్. నాయుడు, ఎమ్మెల్సీలు బుద్ధ నాగ జగదీశ్వరరావు, దువ్వారపురామారావు, రాష్ట్ర మహిళా

అధ్యక్షురాలు వంగలపూడి అనిత, మాజీ ఎమ్మెల్యేలు పీలా గోవింద సత్యనారాయణ. అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ పట్టాభి రామ్. పైలా ముత్యాల నాయుడు, బైరెడ్డి పోతన రెడ్డి. పుచ్చ విజయ్ కుమార్, ప్రణవ్ గోపాల్, నున్న నాగేంద్ర, ఆళ్ల శ్రీనివాసరావు, అక్కిరెడ్డి జగదీశ్, విల్లూరి డాక్టర్ చక్రవర్తి,దొడ్డిరామానంద, నక్క కనకరాజు, నాగోతి శివాజీ తదితరులు పాల్గొన్నారు.



## రష్యాలో 5.20లక్షలు దాటిన కరోనా కేసులు

మాస్కో: ప్రపంచంలోనే అతిపెద్ద దేశం రష్యాలో కరోనా విజృంభిస్తున్నది. గత నెలరోజులుగా ప్రతిరోజూ సగటున 8వేల మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అవుతోంది. శనివారం కొత్తగా 8,706 మందికి వైరస్ సోకినట్లు కరోనా రెస్పాన్స్ సెంటర్ తెలిపింది. దీంతో దేశంలో మొత్తం బాధితుల సంఖ్య 5,20,129కు పెరిగింది. గడచిన 24 గంటల్లో మరో 114 మంది చనిపోవడంతో మరణాల సంఖ్య 6,829కు చేరింది. తాజాగా 5,271 మంది డిశ్చార్జ్ కావడంతో ఇప్పటి వరకూ కోలుకున్న వారి సంఖ్య 274,641కు చేరింది. కరోనా తీవ్రత అధికంగా ఉన్న దేశాల జాబితాలో రష్యా మూడో స్థానంలో ఉన్నది.



## కవి సమయం

### డబ్బుకు లోకం దాసోహం

డబ్బు జబ్బు భలే ప్రమాదం
లోకమంతా డబ్బు చుట్టునే పరిభ్రమణం
డబ్బు తోనే జీవితమన్న భావన
డబ్బుంటేనే విజయమన్న ఆలోచనా ధోరణి
మానవులను మార్చేస్తోంది డబ్బు యంత్రాలుగా
అనుక్షణం డబ్బే లోకంగా బ్రతుకుతుంటే
మానవతా విలువలు, మమతానుబంధాలు
ఆప్యాయతలు, కుటుంబ విలువలు
అన్నీ అవుతున్నాయి సమాధి
డబ్బుకు లోకం దాసోహం
కాగితాల వెనుక మానవుల
స్వస్వరూపం మటుమాయం
నైతిక విలువలకు త్రిలోదకాలిచ్చి
అక్రమ మార్గాల వెంట సంపాదన బహు ప్రమాదం
ప్రతీ పైసా వెయ్యింతల కష్టాన్ని
వసూలు చేసి మరీ వెళుతుంది
సక్రమ మార్గమందు న్యాయార్జితం
లక్ష రెట్లు సుఖాన్ని తృప్తిని ఇస్తుంది
క్షణిక లోభాలకు తలొగ్గి
పేరాసతో డబ్బుకు కక్కుర్తి పడితే
అథ:మ పాతాళానికి పతనం

... కవిత రచన
సి.ప్రతాప్
సెల్ నెం: 90636 22665

## పంచాంగం

మాసం : జ్యేష్ఠ; తిథి : నవమి తె.3.10; ఉ.భా.రా.12.48; ఉ.వ.8.55ల 10.41.

ఆదివారం 14-06-2020

**మేషం** : బంధువులను కలుసుకుంటారు. స్త్రీలకు షాపింగ్‌లోనూ, వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత ముఖ్యం. రావలసిన ధనం వసూలు విషయంలో శ్రమాధిక్యత, ప్రయాసలెదుర్కొంటారు. నూతన పరిచయాలు, వాతావరణం సంతృప్తి నిస్తాయి. **వృషభం** : బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కో వలసి వస్తుంది. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు కలిసివస్తాయి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, ఒప్పందాల్లో మెలకువ వహించండి. **మిథునం** :స్త్రీలకు, గృహ వాతావరణం, సంతానం వైఖరి వల్ల చికాకులు తప్పవు. కళాకారులకు, క్రీడాకారులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పలుకుబడి కలిగిన వ్యక్తుల పరిచయం వల్ల పనులు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం మంచిది కాదు. **కర్కాటకం** :విదేశీ వస్తువుల పట్ల ఆకర్షితులవుతారు. ప్రముఖులను కలుసు కుంటారు. బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. మీ సంతానం ఉన్నతి కోసం కొత్తకొత్త పథకాలు రూపొందిస్తారు. స్త్రీలలో ఒత్తిడి, హడావుడి అధికమవుతాయి. **సింహం** : పోస్టల్, కొరియర్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికమవుతుంది. నిరుద్యోగులకు సదావకాశాలు లభించిన సద్వినియోగం చేసుకోలేరు. ఉపాధ్యాయులకు పై అధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. మీ కళత్ర మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. **కన్య** : కొంతమంది మీతో సన్నిహితంగా ఉంటూనే చాటుగా అపకారం తలపెట్టేందుకు యత్నిస్తారు. చిన్ననాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. స్థిరాస్తిని కొనుగోలుచేయు యత్నాలు ఫలిస్తాయి. పనులు మొదట్లో మందగించినా క్రమేపీ పూర్తికాగలవు. కుటుంబీకులతో దైవ దర్శనాలు చేసుకోగలగుతారు. **తుల** : కాంట్రాక్టర్లకు కార్మికులతో సఖ్యత నెలకొంటుంది. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. భాగస్వామి మాటతీరు, కదలికలను గమనించడం ఎంతైనా మంచిది. **వృశ్చికం** : ఆర్థిక లావాదేవీలు, ఒప్పందాల్లో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. వృత్తిపరంగా ఎదుర్కొంటున్న ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. ఒక్కోసారి మీ జీవిత భాగస్వామి మనస్తత్వం అర్థం చేసుకోవడం కష్టమవుతుంది. సభలు, సమావేశాలల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. **ధనుస్సు** : ఫ్యాన్సీ, స్టేషనరీ, రసాయన, సుగంధ ద్రవ్య వ్యాపారులకు శుభదాయకం. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. ఆకస్మిక ఫీజులు, బిల్లులు చెల్లిస్తారు. పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. సోదరీ, సోదరులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబీకుల ఆరోగ్యంలో మెళకువ అవసరం. **మకరం** : ఆర్థిక కార్యకలాపాలు సానుకూలంగా సాగుతాయి. మీ సంతానం మొండివైఖరి వల్ల చికాకులు వంటివి ఎదుర్కొంటారు. ఫైనాన్స్ వ్యాపారస్తులకు ఖాతాదారుల నుంచి ఒత్తిడి పెరుగుతుంది. నిరుద్యోగులకు తాత్కాలిక అవకాశం లభిస్తుంది. పెద్దలతో కుటుంబ విషయాలు చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారు. **కుంభం** :కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. నిరుద్యోగులకు రాత, మౌఖిక పరీక్షల్లో ఏకాగ్రత ముఖ్యం. కుటుంబ విషయాల్లో స్త్రీలకు పట్టుదల, పంతాలు మంచిది కాదు. ఉద్యోగస్తులకు హోదాతో పాటు బరువు బాధ్యతలు పెరుగుతాయి. ఉపాధ్యాయు లకు పనిభారం అధికమవుతుంది. **మీనం** : గృహంలో మార్పులు, చేర్పులు అనుకూలమైన కాలం. బ్యాంకు డిపాజిట్లు, దీర్ఘ కాలిక పెట్టుబడులకు అనుకూలం. సోదరీ, సోదరుల మధ్య ఏకీభావం కుదరదు.

# యుగాలు విలువలుచాటే యాగాలు

## సంకీర్తన



**యాగాల్లో రకాలు...**
**అశ్వమేధ యాగం,**
**సర్ప యాగం,**
**రాజసూయ యాగం,**
**పుత్రకామేష్టి యాగం,**
**శ్వజిత్ యాగం, వరుణయాగం.**

యజ్ఞం లేదా యాగం ఒక విశిష్టమైన హిందూ సంప్రదాయం. భారతదేశంలో పురాణకాలం నుంచి వివిధ రకాలైన యజ్ఞాలు జరిగాయి. దేవతలకు తృప్తి కలిగించం యజ్ఞం లక్ష్యం. సాధారణంగా యజ్ఞం అనేది అగ్ని (హోమం) వద్ద వేదమంత్రాల సహితంగా జరుగుతుంది. ఇందుకు అనుబంధంగా అనేక నియమాలు, సంప్రదాయాలు ఉన్నాయి. అగ్ని హోత్రం అనేది యజ్ఞంలో ముఖ్యమైన అంశం యజంలో ఒకటిగాని అంతకంటే ఎక్కువగాగాని హోమాగ్నులు ఉంటాయి. ఆ అగ్నిలో నెయ్యి,పాలు ధాన్యం, వంటివి పోస్తుంటారు.

**అశ్వమేధ యాగం :**

అశ్వమేధ యాగం వేద కాలం నుంచి వస్తున్న రాజ సాంప్రదాయాలలో అతి ముఖ్యమైనది. ఈ యాగము వివరముగా యజుర్వేదములో చెప్పబడినది. ఋగ్వేద ములో గుర్రపు బలి గురించి, శ్లోకాలలో కొంత ప్రస్తావన ఉన్నా, యజుర్వేదములో చెప్పినంత వివరముగా చెప్పబడిలేదు. గాయత్రీ పరివార్ 1991 నాటి నుంచి జంతు బలి లేకుండా, అశ్వ మేధ యజ్ఞాన్ని ఆధునిక శైలిలో నిర్వహిస్తున్నారు. అశ్వమేధ యాగాన్ని కేవలం రాజ వంశానికి చెందిన వారు మాత్రమే చేయాలి. ఈ యాగం ఉద్దేశ్యం ఇరుగు పొరుగు దేశాల రాజ్యాల పై ఆధిపత్యాన్ని తెలుపడం తమ రాజ్యం యొక్క గొప్పతనాన్ని చాటుకోవడం. ఈ యాగంలో దృఢంగా ఉండే 24 నుంచి 100 సంవత్సరాల మధ్య వయసు గల మేలు జాతి మగ గుర్రాన్ని మాత్రమే వాడతారు. గుర్రాన్ని మంత్ర జలంతో శుద్ధి చేశాక, ఋత్వికులు దాని చెవిలో మంత్రాలను పఠిస్తారు. ఎవరైనా ఈ గుర్రాన్ని ఆపబోయే వారికి శాపాలను ఇస్తూ, ఒక కుక్కను చంపి సంకేతికంగా శిక్షను తెలియచేస్తారు. ఆ తర్వాత గుర్రాన్ని ఒక సంవత్సరరకాలం (కొంతమంది అర్ధ సంవత్సర కాలమని చెపుతారు) యధేచ్ఛగా తిరగడనికి ఈశాన్య దిశగా వదిలేస్తారు. ఈ గుర్రాన్ని సూర్యునితోనూ, సూర్యుని సాంవత్సరిక గమనముతోనూ పోలుస్తారు. అశ్వము శత్రు రాజ్యంలో సంచరిస్తే నిర్వాహకుడు ఆ శత్రు రాజ్యాన్ని ఆక్రమించుకుంటాడు. గుర్రాన్ని ప్రతీ ఆపద, ఇబ్బందుల నుంచి కాపాడడానికి తోడుగా రాజ కుమారులు కాని సేనాధిపతులు గాని ఉంటారు. నిర్వాహకుని ఇంట్లో ఈ గుర్రం తిరిగే కాలంలో యజ్ఞ యాగాదులు జరుపుతారు.

గుర్రం తిరిగి వచ్చాక మరికొన్ని ఆచారాలను పాటిస్తారు. మరి మూడు గుర్రాలతో ఈ అశ్వాన్ని బంగారు రథానికి కాడి వేసి కట్టి ఋగ్వేదాన్ని పాటిస్తారు. ఆ తర్వాత గుర్రాన్ని స్నానమాడించి, మహారాణీ, తన పరిచారకులు గుర్రాన్ని నేతితో అభ్యంగనమాచరిస్తారు. మహారాణీ ముందు కాళ్లను, పరిచారకులు కడుపు భాగాన్ని, వెనుక కాళ్లను అభ్యంగనమాచరిస్తారు. అశ్వము తల, మెడ, తోకలను బంగారు ఆభరణములతో అలంకరిస్తారు. నిర్వాహకుడు గుర్రానికి రాత్రి నైవేద్యాన్ని సమర్పిస్తాడు. ఆ తర్వాత గుర్రాన్ని, ఒక కొమ్ములులేని మగ మేకను, ఒక గోమృగాన్ని (అడవి బర్రె)ని అగ్ని గుండానికి దగ్గరగా బలి పీఠానికి కట్టి వేస్తారు. ఇంకా 17 జంతువులను గుర్రానికి కడతారు. ఇంకా చాలా పెంపుడు అడవి జంతువులను (ఒక వ్యాఖ్యాత ప్రకారం మొత్తం 609 జంతువులు) వేర్వేరు బలి పీఠాలకు కట్టి వేస్తారు.అప్పుడు ఆ గుర్రాన్ని బలి చేస్తారు.

**CHANGE OF NAME**

I, MOHAMMED SANAULLAH (Old Name) S/o.Late Mohammed Yusuf Resident of Door No. 30-13-16, Flat No.301, ANR Residency, Madhava Street, Dabagardens, VISAKHAPATNAM-530020 changing my name from MOHAMMED SANAULLAH (Old Name) to SHAIK MOHAMMAD SANAVULLAH (New Name) S/o.Late Mohammad Yusuf henceforth I am being called as SHAIK MOHAMMAD SANAVULLAH S/o. LATE MOHAMMAD YUSUF (New Name) for all purposes.

**CHANGE OF NAME**

I, MOHAMMED NOORULLAH (Old Name) S/o .Mohammed Sanaullah Resident of Door No. 30-13-16, Flat No.301, ANR Residency, Madhava Street, Dabagardens, VISAKHAPATNAM-530020 changing my name from MOHAMMED NOORULLAH (Old Name) to SHAIK MOHAMMAD NOORULLAH (New Name) S/o.Shaik Mohammad Sanavullah henceforth I am being called as SHAIK MOHAMMAD NOORULLAH S/o. SHAIK MOHAMMAD SANAVULLAH (New Name) for all purposes

## ఇసుక రీచ్‌లను పరిశీలించిన

### జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి



కోటఉరట్ల : మండలంలో శనివారం ఎమ్మెల్యే గొల్ల బాబురావు, జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి కైలాసపట్నం, గొట్టివాడ గ్రామాల్లో ఉన్న వరహా నది ఇసుక ప్రాంతాల్లో పర్యటన చేశారు. జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇసుక కొరతతో భవన నిర్మాణ పనులు డ్రైనేజీ పనులు నిలిచిపోవడంతో జిల్లాలో 32 ఇసుక రీచ్ లకు ఉత్తర్వులు జారీ చేసామని అలాగే ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఇసుకను రవాణా చేయడానికి ఎడ్ల బండ్లుకు ఉచితంగా ట్రాక్టర్ లకు టన్నుకు 285 రూపాయలు చొప్పున నియమాలను కేటాయింపు చేసామన్నారు.ఈ నిబంధనలు ఎవరైనా వ్యతిరేకంగా చేస్తే వారి పై కఠిన చర్యలు తీసుకుకొమని ఎస్సై సురేష్ కు ఆదేశించారు. గొల్ల బాబురావు మాట్లాడుతూ 6 నెలల నుంచి ఇసుక గురించి ఎంత మొర్ర పెట్టుకున్న ఇసుక లేదని చెప్పుకొచ్చారని నేను చేసిన ప్రయత్నంను అర్థం చేసుకొని జేసీ వేణుగోపాల్ రెడ్డి ఈ రోజు వచ్చి పరిశీలన చేసి ఉత్తర్వులు ఇచ్చునందుకు అనందం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డీవో శివలక్ష్మి జ్యోతి, మైనింగ్ ఏడీ,తహశీల్దార్ రామారావు, పంచాయతీ కార్యదర్శిలు, సచివాలయ సిబ్బంది, పాయకరావుపేట మార్కెట్ వైఎస్ చైర్మెన్ శ్రీను వైఎస్సార్ సిపి నాయకులు రాజాసాగి దత్తుడు సీతబాబు నారాయణమూర్తి రాజు పాల్గొన్నారు.

## అన్నయ్య అన్నంరెడ్డి బాటలో తమ్ముడు పెదిశెట్టి

### కరోనా సహాయకుడుగాపెదిశెట్టి శేఖర్



పరవాడ : పరవాడ మండలము భరణికము పంచాయితీ పరిధిలోగల ప్రజలుకు వైసీపీ యువజనవిభాగం అధ్యక్షుడు పెదిశెట్టి శేఖర్ చేయూతగా నిలిచారు.పెందుర్తి నియోజక వర్గ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ నియోజక వర్గంలో గల పేద ప్రజలుకు చేయూతట్రస్టు ద్వారా నిత్యావసర సరుకులును పంపిణీ చేస్తు ఉంటే అయన తమ్ముడుగా పెదిశెట్టిశేఖర్ భరణికం పంచాయితీ పరిధిలోగల ప్రజలుకు రెండు దఫాలుగా నిత్యావసరసరుకులును పంపిణీ చేశారు. మొదటిసారిగా (ఉల్లిపాయాలు, టమోటా, బంగాళదుంప, వంకాయలు) తదితర నాలుగురకాల కాయగూరలును పేదప్రజలుకు అందజేశారు. సచివాలయం సిబ్బందికి, వాలెంటర్లీకు మరియు మండలములో గల విఆర్ ఎలుకు కూరగాయలు, గోధుమపిండి,పంచదార తథితర నిత్యావసర వస్తువులును పంపిణీచేసి కరోనా సహకుడుగా పేరు పొందారు. రెండో దఫాగా రావాడవైసిపి అభ్యర్ది బియన్ అర్ మరియు శేఖర్ కలిసి ఐదురకాల నిత్యావసర సరుకులును అందజేసారు. స్దానిక విలేఖర్లుకు 5కెజీలు బియ్యం,కందిపప్పు,పంచదార, గోధుమ నూక, ఇడ్లీనూక మరియు కాయగూరలును అందజేసి అయన మానవత్వాన్ని చాటుకున్నారు. కరోనావంటి విపత్కర పరిస్దితిలో పెదిశెట్టి శేఖర్ చేసిన సేవలును పలువురుకొనియాడారు. అనంతరము విజయభాను ప్రతినిధితో యువ జన విభాగం అధ్యక్షులు పెదిశెట్టి శేఖర్ మాట్లాడుతూ అన్నయ్య స్దానిక శాసనసభ్యులు అన్నంరెడ్డి అధీప్‌రాజ్ చేసేసేవలు తనకు ఎంతగానో స్ఫూర్తి నిచ్చాయన్నారు. అయన్ని స్ఫూర్తిగా తీసుకోని ఇటువంటీ సేవా కార్య క్రమాలును చేపడుతున్నాను అని ఈ సందర్భంగా అయన అన్నారు.

## జూలై 10 వరకు

## జగనన్న చేదోడుకు గడువు

శ్రీకాకుళం : దుకాణాలు కలిగి అర్హత కలిగిన నాయీ బ్రాహ్మణులు, రజకులు, టైలర్లు జూలై 10 వ తేదీ లోగా దరఖాస్తు సమర్పించాలని .సి. కార్పొరేషన్ కార్య నిర్వాహక సంచాలకులు జి,రాజా రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 'జగనన్న చేదోడు' పథకం క్రింద దుకాణాలు కలిగి, అర్హత కలిగి ఉండి ఇంకనూ దరఖాస్తు చేసుకోని రజకులు, నాయీ బ్రాహ్మణులు, టైలర్స్ ఎవరైనా జూలై 10 వ తేదీ లోగా గ్రామ/వార్డు సచివాలయముల వద్ద నమోదు చేసుకోవాలని ముఖ్యమంత్రి వర్యులు తెలియజేశారని చెప్పారు. సంబంధిత గ్రామ/వార్డు సచివాలయముల వద్దకు వెళ్లి తెలుపు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, షాప్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, బ్యాంకు పాస్ బుక్ నకళ్లతో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

## 1వ వార్డ్ జనసేన కార్పొరేటర్

### కిడ్నీ బాధితునికి నిత్యావసర సరుకులు అందజేత



భీమునిపట్నం : జివియంసి భీమిలి జోన్ 1వ వార్డ్ జనసేన కార్పొరేటర్ అభ్యర్థి పరిమి భువనేశ్వరి శనివారం కిడ్నీ సమస్య బాధపడుతున్న కుటుంబాన్ని పరామర్శించి వారికి నిత్యా వసర సరుకులు అందజేశారు.

## నగరంపాలెంలో నాటుసారా బట్టీలు పై దాడులు

- *5000 లీటర్ల పులుపు ధ్వంసం*
- *160 లీటర్ల నాటుసారా స్వాధీనం*
- *ఐదుగురు వ్యక్తుల పై కేసు నమోదు*



దేవరాపల్లి : మండలంలోని వాలాబు పంచాయతీ శివారు నగరంపాలెం గ్రామ సమీపంలోని నాటు సారా బట్టీలు పై పోలీసులు దాడులు నిర్వహించి భారీగా నాటుసారా పులుపులను ధ్వంసం చేశారు. మారుమూల గిరిజన ప్రాంతంలో సారా వంటకాలకు పాల్పడుతున్నారని ముందస్తు సమాచారం మేరకు ఎస్ఐ పి.నరసింహమూర్తి తన సిబ్బందితో శనివారం ఆకస్మిక దాడులు చేశారు.

ఈ దాడుల్లో పట్టుబడ్డ 5000 లీటర్ల నాటుసారా పులుపు ధ్వంసం చేసి, 160 లీటర్ల నాటుసారా స్వాధీనపరచుకుని ఐదుగురు వ్యక్తుల పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. అనంతగిరి మండలం జీన బాడు పంచాయతీ దాయిత్తీ గ్రామానికి చెందిన మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నాటుసారా వంటకాలు, అమ్మకాలుకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడిలో కానిస్టేబుల్ ఎల్. రాము,సాయి వెంకట రావు, ప్రసాదు, సూరిబాబు ఉన్నారు.

## ప్రతిపక్ష నాయకులే టార్గట్‌గా అరెస్టులు సాగుతున్నాయి

### తగరపువలస డివిజన్ టీడీపీ అద్యక్షుడు తమ్మిన సూరిబాబు



భీమునిపట్నం : అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాడనే ఉద్దేశంతో ఒక నిరాధారణ కేసును అచ్చెన్నాయుడిపై నమోదు చేశారని తగరపు వలస డివిజన్ టీడీపీ అద్యక్షుడు తమ్మిన సూరిబాబు విమర్శించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ ఒక టెర్రరిస్టును అరెస్టు చేసినట్టు అరెస్టు చేశారని మండిపడ్డారు. ప్రతిపక్ష నాయకులే టార్గట్‌గా ఈ అరెస్టులు సాగుతున్నాయని వ్యాఖ్యానించారు. అచ్చెన్నాయుడి పాత్ర ఈఎస్ఐ కొనుగోలులో ఉన్నట్లైతే ఆయనను ఎందుకు విచారించలేదని ప్రశ్నించారు.. ఆపరేషన్ చేసుకున్న వ్యక్తిని దాదాపు 20 గంటల పాటు ప్రయాణంలో కూర్చోబెట్టారన్నారు. ఇలానే అరెస్టులు జరిగితే రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలవుతున్నట్లే అని వ్యాఖ్యానించారు. జగన్ ప్రజాస్వామ్య వ్యవస్థలన్నింటినీ స్వతంత్రంగా పనిచేయనీకుండా చేస్తున్నారన్నారు. కేసులు ముందుగానే రెడీ చేసుకుని ఒక పగడ్బందీ ప్రణాళికతో అరెస్టులు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ జిల్లా టీడీపీ ఆర్గ నైజింగ్ సెకరెట్రీ చిలకా నర్సింగరావు, కె రాంబాబు, బిసి సెల్ అధ్యక్షుడు పైడిరాజు, ఎస్ సి సెల్ అధ్యక్షుడు రవ్వ వెంకటరావు, టి అప్పలరాజు, పిట్ట.సురేష్, పిల్లా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండస్ హాస్పిటల్ ఛైర్మన్

### డాక్టర్ సత్యనారాయణ మృతికి సంతాపం



విశాఖపట్నం : విశాఖ నగరంలో ప్రముఖ హస్పిటల్ అయిన ఇండస్ హస్పిటల్ చైర్మన్ డాక్టర్ సత్యనారాయణ హఠాన్మరణం చెందారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.నరసింగరావు, జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, నగర కార్యదర్శి డాక్టర్ బి.గంగారావు, వివిఎస్ పద్మనాభరాజు వారి ఇంటికి చేరుకొని భౌతిక కాయానికి నివాళిలర్పించారు. నగరంలో మంచి న్యూరో ఫిజిషియన్‌గా డాక్టర్ సత్యనారాయణ గుర్తింపు తెచ్చుకున్నారని సిహెచ్ నరసింగరావు పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండషన్ వారు

## అంధులకు నిత్యావసర సరుకులు పంపిణీ



భీమునిపట్నం : విశాఖ జీవిఎంసి పరిధి మారికవలస గ్రామం లో ఉన్న 22 మంది అందుల కుటంబాలకు భీమిలీ కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండషన్ తరపున ఛైర్మన్ కలిగొట్ల శ్రీరామ చంద్ర మూర్తి శనివారం ఒక నెలకు సరిపడ బియ్యం, పంచదార, నూనె, పప్పు దినుసులు, అందజేశారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ సభ్యులు ఎం శంకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి అచ్చెన్నాయుడు అరెస్టు అన్యాయం



అచ్యుతాపురం : మాజీ మంత్రి , టిడిపి ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు అరెస్టు అన్యాయమని జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ చైర్మన్ గనగళ్ల వివేక్ అన్నారు . శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతున్న సమయంలో అచ్చెన్నా యుడును అరెస్టు చేసి బీసీల నోరు నొక్కాలని ఉద్దేశ్యంతో అన్యాయంగా అరెస్టు చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జెడ్ చింతువా పంచాయితీ గ్రామ కమిటి అద్యక్షుడు చెల్లూరి ఆనంద్ , లోవపాలెం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ చోడిపల్లి గంగరాజు, గనగళ్ల ధనరాజు తదితరులు ఉన్నారు.

## కొయ్యూరు మండల పరిషత్ ఏవో

### షేక్ రెహమాన్ అనారోగ్యంతో మృతి



కొయ్యూరు : కొయ్యూరు మండల్ పరిషత్ ఏవో షేక్ రెహమాన్ శనివారం అనారోగ్యంతో విశాఖ ఆసుపత్రిలో మృతి చెందారు. సొంత గ్రామం కేడీపేటలో మూడు రోజుల క్రితం అతనికి హార్ట్ ఎటాక్ రావడంతో కుటుంబ సభ్యులు విశాఖపట్నం ఆసుపత్రికి తరలించగా ఆయన శనివారం మృతి చెందారు. గత సంవత్సరం నుంచి కొయ్యూరులో విధులు నిర్వహిస్తున్నారు. ఆయన మరణంతో కుటుంబ సభ్యులు, తోటి సిబ్బంది శోక సముద్రంలో మునిగిపోయారు.

## జర్నలిస్టుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి ముత్తంశెట్టికి ఘనంగా సత్కారం



విశాఖపట్నం : రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాసరావు అన్నారు వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు ఆధ్వర్యంలో శనివారం కార్యవర్గసభ్యులు మంత్రి ముత్తంశెట్టిని కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలు అంశాలను మంత్రితో చర్చించారు. జర్నలిస్టుల పెండింగ్ సమస్యలను త్వరలో పరిష్కరించాలని వీరు కోరారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ పరంగా జర్నలిస్టులకు అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. తనకు జర్నలిస్టులంటే అపారమైన గౌరవమని తాను ఈ స్థాయికి చేరుకోగలగడంలో ఎంతో మంది జర్నలిస్టులు సహకారం అందించారన్నారు. విజెఎఫ్ సభ్యుల అభివృద్ధికి తన వంతు చేయూతనందిస్తానన్నారు.

ఈ సందర్భంగా మంత్రికి సింహాద్రినాధుడి చిత్ర పటానికి ఫోరం అధ్యక్షక్షులు గంట్ల శ్రీనుబాబు సమర్పించారు. ఉపాధ్యక్షులు ఆర్ నాగరాజ్ పట్నాయక్ పలు అంశాలను మంత్రికి నివేదించారు.

ఈ కార్యక్రమంలో విజెఎఫ్ కార్యదర్శి ఎస్ దుర్గారావు, జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్, కార్యవర్గ సభ్యులు ఇరోతి ఈశ్వరరావు, ఎమ్మెస్సార్ ప్రసాద్ , శేఖర్ మంత్రి తదితర్లు పాల్గొన్నారు.

## తగాదాలలో గాయపడిన వ్యక్తి మృతి

కాట్రేనికోన : తూర్పుగోదావరి జిల్లా కాట్రేనికోన మండలం చేయ్యేరు గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. రెండురోజుల క్రితం సరిహద్దు తగాదాలో జరిగిన దాడిలో గాయపడి చికిత్స పొందుతూ యాళ్ల అర్జునరావు మృతిచెందడంతో మృతుని బందువులు ఆందోళన చెందుతున్నారు. రాజకీయ ప్రోద్బలంతోనే దాడి జరిగిందని ఆరోపించారు. దళితులమని మాగోడు పోలీసులు పట్టించుకోవడంలేదని మృతుని బందువులు చెబుతున్నారు. న్యాయం చేయాలంటూ ఒంటిపై పెట్రోలు పోసుకుని ఆత్మహత్య యత్నం చేసుకున్న దళితయువకుడుని అడ్డుకుని అదుపులోకి తీసుకున్న పోలీసులు. ప్రస్తుతం చెయ్యేరు గ్రామం పోలీసుల వలయంలో ఉంది.

## 21న సత్యదేవుని ఆలయం మూసివేత



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం నందు 21వ తేదీ శ్రీ శర్వారి నామ సంవత్సరము జ్యేష్ఠ బహుళ అమావాస్య ఆదివారం రోజున ఉదయం గం.10-25 ని.ల నుండి మధ్యాహ్నం గం.1-54 ని.ల వరకు సూర్య గ్రహణం ఏర్పడుచున్నది.

కావున ఆరోజు శ్రీ స్వామివారి సన్నిధిలో ఉదయం పూట దర్శనములు, ఇతర ఆర్జిత సేవలు నిలుపుదల చేయడ మైనది.

## ఘనంగా సత్యదేవుని ప్రాకార సేవ



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం రత్నగిరి వాసుడైన శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివార్కి శనివారం ప్రాకారసేవ ఘనంగా జరిగింది. ఉదయం 10 గంటలకు శ్రీ స్వామి,అమ్మవార్లను ప్రాధాన రాజగోపురం వద్దకు తోడ్కొని వచ్చి సర్వాంగ సుందరంగా తిర్చి దిద్దిన వెండి తిరు చ్చిపై ఆశినులు గావించి భక్తుల గోవింద నామ స్మరణాలు,మేళ,తాళాలు సడుమ ఘనంగా జరిగింది.

## కరోనా వైరస్ వ్యాప్తి అరికట్టేందుకు
# నేడు మాంసం దుకాణాలు మూసివేయాలి

కాకినాడ నగరపాలక సంస్థ కమిషనరు స్వప్నిల్ దిన్‌కర్ పుండ్కర్ ఐ.ఏ.ఎస్



కాకినాడ : కాకినాడ నగరపాలక సంస్థ కమిషనరు స్వప్నిల్ దిన్ కర్ పుండ్కర్ ఐ.ఏ.ఎస్, వారు ప్రస్తుతం కాకినాడ నగర వ్యాప్తంగా ప్రబలుతున్న (కోవిడ్-19) కరోనా వైరస్ వ్యాప్తిని నగర పరిధిలో అరికట్టుటలో భాగంగా నగరపాలక సంస్థ పరిధిలో ఆదివారం అనగా అన్ని మాంసం విక్రయ దుకాణములను పూర్తిగా మూసివేయ వలసినదిగాను, నగర ప్రజలు అందరూ కూడా పూర్తిగా సహకరించి ఇళ్ళ నుండి మాంసం కొనుగోలు నిమిత్తం బయటకు రాకుండా ఉండాలని కోరుచున్నారు.

అదే విధంగా నగరంలో ఉన్న అన్ని మాంసం విక్రయ దుకాణములను పూర్తిగా మూసివేయ కుండా ఎవరైనా మాంసం విక్రయాలు జరిపినా, లేదా ప్రజలు ఎవరైనా కొనుగోలు నిమిత్తం బయటకు వచ్చినా వారు కోవిడ్-19 చట్ట ప్రకారం శిక్షార్హులు అగుదురు కావున నగర ప్రజలు అందరు సహకరించి కాకినాడ నగరమును కరోనా రహిత నగరముగా చేయుటకు తోడ్పాటు నందించాలని కోరుచున్నారు. నగర ప్రజలు వారి యొక్క వ్యక్తిగత ఆరోగ్యం దృష్ట్యా మరియూ వారి యొక్క వ్యక్తిగత పరిశుభ్రతను పాటింపచేయు దృష్ట్యా అందరూ విధిగా తగు ముందస్తు జాగ్రత్తలు పాటించి కరోనా వైరస్ బారిన పడకుండా మరియు వైరస్ వ్యాప్తిని అరికట్టుటలో ముఖ్య భూమిక పోషించాలని తెలియజేయుచున్నారు.

## ఇండ్ల పట్టాలకు స్థల సేకరణలో
# అగ్రస్థానంలో పెద్దాపురం డివిజన్





పెద్దాపురం : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న సంచలన నిర్ణయం నేపధ్యంలో అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించడానికి వీలుగా పెద్దాపురం డివిజన్ పరిధిలో నిబంధనలకు లోబడి 1300 ఎకరాలు సకాలంలో నూరుశాతం భూమి సేకరించడం జరిగిందని పెద్దాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్.మల్లిబాబు తెలిపారు. త్వరలో అందరికి ఇండ్ల పట్టాల పంపిణీ చేయవలసిన నేపధ్యంలో 550 ఎకరాలు ప్రభుత్వ భూమి, 750 ఎకరాలు ప్రైవేటు భూమి సేకరించడం జరిగిందని మల్లిబాబు తెలిపారు. 1300 ఎకరాలులో 53 వేల మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు అందజేయడానికి అధికార యంత్రాంగం సర్వ సన్నద్ధంగా వుందని మల్లిబాబు తెలిపారు. అదేవిధంగా పెద్దాపురం మండల రెవెన్యూ పరిధిలో 168 ఎకరాల భూమిని సేకరించగా దానికిలో టౌన్ పరిధిలో 2294 మంది రూరల్ పరిధిలో 3574 మందికి ఇండ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులు కలరని పెద్దాపురం మండల రెవెన్యూ అధికారిణి శ్రీదేవి తెలిపారు.

# కార్పొరేషన్ లోన్ లు సబ్సిడీ మీద ఇవ్వాలి
## గంటా నూకరాజు



భీమునిపట్నం : స్థానిక టీడీపీ పార్టీ కార్యాలయంలో భీమిలి డివిజన్ టిడిపి అధ్యక్షుడు గంటానూకరాజు విలేకరు లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై ఎస్.జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కొద్ది నెలలకే రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల కులాలకు కార్పొరేషన్ లోన్ లు సబ్సిడీపై ఇస్తామని చెప్పి ఒక్క సబ్సిడీ లోన్ కూడా ఇవ్వకుండా ఆ నిధులన్నీ వేరేపధకానికి దారి మల్లించి మోసం చేసారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో బి.సి.,ఎస్.సి., ఎస్.టి., మైనారిటీ, కాపు,బ్రాహ్మణ కార్పొరేషన్ లు పెట్టి నిధులు కేటాయించారని కానీ జగన్మోహన్ రెడ్డి సి.ఎం సామాజిక వర్గాలకు చెందిన కార్పొరేషన్ లు, ఉన్నత కార్పొరేషన్ అని తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలను నిట్ట నిలువునా ముంచారని ఆవేదన వ్యక్తం చేసారు.

కంటి తుడుపు చర్యగా వాహనమిత్ర, నాయీ బ్రాహ్మణ, ఇతర వర్గాల ప్రజలకు సంవత్సరానికి పదివేల రూపా యలు ఇస్తున్నామని చెప్పి ప్రజ లను మోసం చేసి కార్పొరేషన్ సబ్సిడీ ఋణాలు ఇవ్వడం లేద ని అన్నారు. జగనన్న చేదోడు పధకమని చెప్పి 137 బి.సి.కులాలు ఉంటే కేవలం 5 కులాలకు మాత్రమే లబ్ధి పొందేవిధంగా చేస్తున్నారని కంటి తుడుపు చర్యగా ఏదో ఒక పథకం పెట్టడం గతంలో ఉన్న వివిధ సామాజిక వర్గాలవారికి ఉపయోగ పడే పధకాలను ఎత్తివేయం చడం సరి కాదని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజాసంక్షేమం దృష్ట్యా అడుగులు వేయాలని, కక్ష సాధింపులు, ప్రశ్నించే వారిపై వేధింపులు మాను కోవాలని చెప్పారు.

# అన్నార్తులకు అల్పాహారం, భోజనం పంపిణీ



అన్నార్తుల ఆకలి తీర్చడం కోసం.. 85 రోజులుగా.. అలుపెరగకుండా.. వివేకానంద సంస్థ సేవా కార్యక్రమాలు... నిరుపేదల కడుపు నింపేందుకు.. దాతలు ముందుకు రావాలి.. అధ్యక్షుడు సూరాడ అప్పారావు... ప్రభుత్వ ఘోషా ఆస్పత్రిలో ఉన్న.. గర్భిణీలకు, బాలింతలకు, వారి సహాయకులకు.. శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆహార ప్యాకెట్లు అందజేసింది. ప్రముఖ సంఘసేవకులు.. డి.ఎస్.అగర్వా ల్ చేతుల మీదుగా.. ఈ సేవా కార్యక్రమం నిర్వహించింది. నిరుపేదల కడుపు నింపేందుకు.. మనసున్న దాతలు ముందుకు రావాలని.. సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు విజ్ఞప్తి చేశారు.. లాక్ డౌన్ కారణంగా.. ఏ ఒక్క నిరుపేద ఆకలితో ఉండకూడదని ఆశయంతో.. 85 రోజులుగా.. అలుపెరగకుండా.. సేవా కార్య కమాలు నిర్వహిసున్నామని ఆయన వెల్లడించారు. ప్రతీరోజు గర్భిణీలకు, శిశువుల తల్లులకు, మరియు వారి సహాయకులకు, కూరగాయలు అమ్మే రైతులకు, ప్రజల ఆరోగ్యం కోసం శ్రమించే పారిశుద్ధ్య సిబ్బందికి, ప్రజాసేవలో రాత్రి పగలు కష్టపడుతున్న పోలీసులకు, జీవనోపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్న క్యాబ్ డ్రైవర్లకు, చేపలు అమ్ముకుని జీవనం సాగించే మత్స్యకార మహిళలకు, రోడ్లపై జీవనం సాగించే అనాధలకు...ఉదయం అల్పాహారం, రాగి జావ, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందజేస్తున్నామని తెలియజేశారు.. మనసున్న మారాజులు ముందుకు వచ్చి చేయూత అందిస్తే.. మరింత ఎక్కువ మందికి ఆహారం అందిస్తామని.. వివరించారు.. ఆహార ప్యాకెట్లు పంపిణీ తోపాటు.. స్థానికంగా ఉన్న ప్రతీ నిరుపేదల ఇంటికే వెళ్లి.. బియ్యం బస్తాలు, కందిపప్పు, పంచదార, నూనె ప్యాకెట్లు, పాల ప్యాకెట్, సబ్బులు రొట్టెలు, పాల ప్యాకెట్లు, కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువులు అందజేస్తున్నా మన్నారు..

# కరోనాపై ఆందోళన అనవసరం - అప్రమత్తతే అవసరం

**విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి, ఐ.పి.ఎస్**



విజయనగరం : కోవిడ్-19 వైరస్ వ్యాప్తిని నివారించేందుకు, ప్రజందరూ పోలీసుశాఖకు సహకరించాలని, ప్రతీ ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ బి.రాజకుమారి శనివారం అన్నారు. జిల్లా ఎస్పీ బి. రాజకుమారి మాట్లాడుతూ కరోనా నియంత్రణ చర్యల్లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించి, జాగృతి పర్చి, వారిని అప్రమత్తం చేసేందుకుగాను ప్రత్యేకంగా "కరోనా అవేర్‌నెస్ టీం"లను జిల్లాలో ఏర్పాటు చేసామన్నారు. లాక్‌డౌన్ - 5 నిబంధనల్లో భాగంగా రాత్రి 9 గం॥ల నుండి ఉదయం 5 గం॥ల వరకు కర్ఫ్యూ అమలులో ఉంటుందని, ఈ సమయంలో ప్రజలెవ్వరూ రోడ్ల మీద తిరగుటకు అనుమతి లేదన్నారు. ఎవరైనా కర్ఫ్యూ సమయాల్లో బయట తిరిగినట్లయితే వారి వాహనాలను స్వాధీనం చేసుకోవడంతోపాటు, వారిపై డిజాస్టర్ మేనేజ్‌మెంటు చట్టం, ఎపిడమిక్ చట్టం, సెక్షను 188 ఐపిసి ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కరోనా విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ కరోనాపై పోరాడేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రస్తుతం కరోనా సోకిన వ్యక్తుల్లో వ్యాధి లక్షణాలు కనిపించని కారణంగా, వారు మన ప్రక్కనే ఉన్నప్పటికీ వారిని గుర్తించడం కష్టతరమవుతున్న పరిస్థితుల్లో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. సాధ్యమైనంత వరకు 65సం॥ల పైబడిన వారు 10సం॥ల లోపు పిల్లలు బయట తిరగకుండా చూడాలన్నారు. ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా మాస్క్‌ను ధరించాలని, వ్యక్తుల మధ్య కనీసం ఆరు అడుగుల భౌతిక దూరం ఉండే విధంగాను, చేతులను తరుచూ శుభ్రపర్చుకొనే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మన దగ్గరి బంధువుల ఇండ్లకు చుట్టరికాలకు వెళ్ళడం, వేడుకలకు, అంత్యక్రియల్లో పాల్గనే కార్యక్రమాలకు సాధ్యమైనంత వరకు దూరం ఉండాలన్నారు. జాగ్రత్తలు తీసుకోవడంలో మీరు చూపే నిర్లక్ష్యం కారణంగా మీ కుటుంబ సభ్యులు కూడా వ్యాధి సోకే అవకాశం ఉన్నదన్న విషయాన్ని మరవద్దని ప్రజలకు జిల్లా ఎస్పీ హెచ్చరించారు. కావున, ప్రజలంతా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని, ఆందోళన అనవసరమని, అప్రమత్తతే అవసరమని ప్రజలకు జిల్లా ఎస్పీ బి. రాజకుమారి పిలుపునిచ్చారు. కి బలవ్వకుండా బారిన ని సూచించారు. చూడాలన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే వేడుకలకు హాజరుకావాలన్నారు.

**అవగాహన కల్పించుటలో కరోనా అవేర్‌నెస్ బృందాలు**

విజయనగరం పట్టణంలో జిల్లా ఎస్పీ బి. రాజకుమారి రాత్రి పలు ప్రాంతాలను సందర్శించి, ముఖ్యమైన కూడళ్ళలో ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టారు. కరోనా అవేర్‌నెస్ బృందాలు నిర్వహించాల్సిన విధులపై వారికి జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేసారు. ప్రజలెవ్వరూ కర్ఫ్యూ అమలులో ఉన్న సమ యంలో బటయ తిరగకుండా చూడాలన్నారు. మాస్క్ లేకుండా బయట కనిపించే వ్యక్తులను మున్సిపల్ అధికారుల వద్ద హాజరుపర్చి, వారికి అపరాధ రుసుం వేసే విధంగా చూడాలన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో కరోనా అవేర్‌నెస్ బృందాలు పట్టణంలో ముఖ్య కూడళ్ళలో తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

## వార్డు సచివాలయాల సిబ్బందికి
# మంచి నీటి సౌకర్యంకు వాటర్ డిస్పెన్సర్ ఏర్పాటు



కాకినాడ : కాకినాడ నగరపాలక సంస్థ కమిషనరు స్వప్నిల్ దిన్ కర్ పుండ్కర్ ఐ.ఏ.ఎస్, వారు శనివారం ఆకస్మిక తనిఖిలలో భాగంగా నగరపాలక సంస్థ పరిధిలో స్థానిక వినాయక కేఫ్ ప్రాంతం నందు అమృత్ పదకం నిధులతో నిర్మించుచున్న మురుగు కాలువల నిర్మాణములను తనిఖీ చేసినారు. తదుపరి ప్రతి శనివారం నగరపాలక సంస్థ కార్యాలయములో పాటించు పరిశుభ్రతా శనివారం కార్యక్రమంలో పాల్గొనినారు. ఆసందర్భంగా నగరపాలక సంస్థ కార్యాలయ లోపలి ఆవరణలో ప్రతి రోజు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అందరు సిబ్బంది విధిగా వారి వారి ప్రదేశములను స్వయంగా శుభ్రపరచుకోనుట అలవాటు చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా నగరపాలక సంస్థ కార్యాలయములో ఏర్పాటు చేసిన వార్డు సచివాలయాల మానిటరింగ్ సెల్ నందు సిబ్బంది కి మంచి నీటి సౌకర్యం నిమిత్తం వాటర్ డిస్పెన్సర్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించినారు. అదే విధంగా కార్యాలయం వెలుపల వాహనాలు ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేయ కుండా,ఎవరికి కేటాయించిన ప్రదేశములలో వారు వాహనములను నిలుపుదల చేసుకోను విధంగా ఏర్పాటు చేశారు. తదుపరి ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి పరిసర ప్రాంతములో అభివృద్ధి పనులు పరిశీలనకు వెళ్ళగా నడకబాటను ఆక్రమించి నడకబాటపై వాహనాలు నిలిపి ఉండుట గమనించి అక్కడి పోలీసు సిబ్బందిని పిలిచి సదరు వాహనములలో గాలి తీయించి వేసినారు. ఆపై సదరు వాహన దారులపై ఆగ్రహం వ్యక్తపరచుచూ వారి వద్దనుండి జరిమానాలు వసూలు చేయవలసినదిగా ట్రాఫిక్ పోలీసు వారికి ఆదేశములు జారీచేసినారు.

రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు చేయుట వలన రహదార్లపై రద్దీ ఏర్పడుతుందని ఇకపై రోడ్డుకు ఇరువైపులా ఎవరూ ఆక్రమణలు చేయరాదని, అదేవిధంగా వాహనాలు నిలుపుట చేయరాదని, అట్లు చేసిన వారిని గుర్తించిన ఎడల వారిపై జరిమానాలు విధించుట, చట్ట పరమైన కఠిన చర్యలు చేపట్టాలని పోలీసు శాఖ వారిని ఆదేశించారు.

ఈ పర్యటనలో కమిషనర్ వారితో పాటు సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.సత్యనారాయణ రాజు, ప్రజారోగ్య విభాగాదికారి పి.ప్రశాంత్, ఇతరసిబ్బంది హాజరయ్యారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు, కేరళ మాజీ ముఖ్యమంత్రి, సీపీఎం అఖిల భారత కార్యదర్శి
# కామ్రేడ్ ఇఎంఎస్ నంబూద్రిపాద్‌కి ఘననివాళి

విశాఖపట్నం : స్వాతంత్ర్య సమరయోధుడు, కేరళ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం అఖిల భారత కార్యదర్శి కామ్రేడ్ ఇఎంఎస్ నంబూద్రిపాద్ 111వ జయంతి సందర్భంగా శనివారం విశాఖ జగదాంబ వద్ద గల సిపిఎం కార్యాలయంలో ఆయన చిత్రపటాకినికి సిపిఎం పార్టీ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ సిహెచ్ నరసింగరావు పూలమాలవేసి ఘనంగా నివాళిలర్పించారు. నగర కార్యదర్శి కామ్రేడ్ డాక్టర్ బి.గంగారావు అధ్యక్షతన జరిగిన ఈ సభనుద్దేశించి కామ్రేడ్ సిహెచ్ నరసింగరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని అనేక త్యాగాలు చేసినా ధన్యజీవి కామ్రేడ్ ఇఎంఎస్ నంబూద్రిపాద్. మొట్టమొదట కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని కేరళలో ఏర్పాటు చేయడంలోనూ, మొట్టమొదట ముఖ్యమంత్రి గానూ, ప్రభుత్వం ఏర్పాటులోనూ కామ్రేడ్ ఇఎంఎస్ నంబూద్రిపాద్ కీలకమైనపాత్ర నిర్వహించారు. కమ్యూనిస్టు ఉద్యమంలో వచ్చి అనేక ఒడిదుడుకులను అధిగమిస్తూ సిపిఎం పార్టీ ఏర్పాటులో మంచిపాత్ర నిర్వహించారు. సనాతన కుటుంబంలో జన్మించినప్పటికీ అభ్యుదయభావాలవైపు చివరి వరకు నిలబడ్డారు. కులవివక్షకు వ్యతిరేకంగా, కార్మిక, కర్షక, కూలీల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించారు. సైద్ధాంతిక అధ్యాయనంలో దిట్ట. అనేక రచనలు కూడా చేశారు. ఆనాడు కేరళలో వేసిన పునాది నేడు కోవిడ్‌ను జయించే స్థితికి వచ్చింది. కేరళ విద్యా, వైద్యంలో దేశంలోనే అగ్రాభాగన వుందని కొనియాడారు. ఈ



కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కె.లోకనాథం, సిపిఎం సీనియర్ నాయకులు వివిఎస్ పద్మనాభరాజు, ఎం.జుగ్గనాయయుడు, ఆర్‌కెఎస్‌వి కుమార్, పి.మణి, జి.కోటేశ్వర రావు, ఎం.సుబ్బారావు, బొట్టా ఈశ్వరమ్మ, రమణి, జివిఎన్ చలపతి, రాంబాబు తదితరులు పాల్గొని ఘన నివాళిలర్పించారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు టాప్

**- 84.7 శాతం ఉత్తీర్ణత సాధించిన ఘనత - జిల్లాలోనే దేవరాపల్లి జూనియర్ కళాశాలకు ప్రథమ స్థానం**

దేవరాపల్లి : ఈ ఏడాది ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల్లో దేవరాపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి తమ ప్రతిభను కనబరిచారు. ఏపిలో శుక్రవారం ఇంటర్ ఫలితాలు విడుదల చేసిన విషయం తెలిసిందే, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 2020 ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో 84.7 శాతంతో జిల్లాలోనే ప్రథమ స్థానం సాధించారు. అంతే కాకుండా జిల్లాలో మొదటి సంవత్సరంలో రెండో స్థానం, ద్వితీయ సంవత్సరంలో ఒకేషనల్ మూడో స్థానంలో నిలిచి దేవరాపల్లి మండలానికే గుర్తింపు తెచ్చి పెట్టారు. దీనికి సంబంధించిన వివరాలను స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ టి. స్వర్ణలత తెలిపారు.









ఎన్.అరుణ్‌కుమార్ 9పాయింట్స్ | ఎ.సాక్షి 93.2 | డి.నాగరత్నం 8.95% | జి.ఉమాదేవి 72.7%

ఈ ఏడాది ద్వితీయ సంవత్సరంలో జనరల్ 72 మందికి 61 మంది పాస్ అయి 85 శాతం, ఒకేషనల్ లో 60 మందికి 52 మంది పాసై 87శాతం సాధించారన్నారు. అదే విధంగా ప్రథమ సంవత్సరంలో జనరల్ 74 మందికి 25 మంది పాసై 34 శాతం సాధించగా, ఒకేషనల్ లో 76 మందికి 55 మంది పాసై 73 శాతం సాధించారు. ద్వితీయ సంవత్సరం లో ఉత్తమ ఫలితాలు సాధించిన వారిలో ఒకేషనల్ (ఈ టి)ఎన్. అరుణకుమార్ 9 పెయింట్, ఏ. స్వాతి( సి ఎస్ ఈ) 8.95, బి. నాగరత్నం (బై పి సి )8.95, ఆర్. కుమార్ (హెచ్ ఈ సి ) 8.50, ఎస్. దుర్గాప్రసాద్ (ఒకేషనల్)8.45, జి. సతీష్ (ఎం పి సి )7.46, సాయికిరణ్ (సి ఈ సి )7.02 మార్కులు సాధించారన్నారు. మొదటి సంవత్సరంలో కే. అప్పలరాజు(ఎం పి సి) 340/470,ఏ. సాక్షి (ఓఎస్) 466/500,జి. ఉమాదేవి (బైపిసి) 320/440 కూడా తమ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని పేర్కొన్నారు.

గత ఏడాది కంటే ఈ ఏడాది మెరుగైన ఫలితాలు సాధించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు.

ఈ విద్యా సంవత్సరంలో జనరల్, ఒకేషనల్ గ్రూపులు ఇంగ్లీష్ మీడియంలో తరగతులు నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ స్వర్ణలత తెలిపారు.అలాగే తెనుగు పూడి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రథమ సంవత్సరం ఫలితాలలో 74.6 శాతం, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 87.18 శాతం,ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎస్ విక్టర్ పాల్ తెలిపారు.

# ఎస్ఈబి దాడులలో భారీగా నాటు సారా స్వాధీనం

## - స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంటు బ్యూరో అదనపు ఎస్పీ ఎన్.శ్రీదేవీరావు



విజయనగరం : విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి, ఐ.పి.ఎస్ ఆదేశాలతో, ఎస్ఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్. శ్రీదేవీరావు ఆధ్వర్యంలో, పార్వతీపురం ఇన్‌చార్జ్ డిఎస్పీ శ్రీ ఎం.శ్రీనివాసరావు మరియు స్థానిక పోలీసులుఎస్.ఇ.బి అధికారులు, సిబ్బందితో 15 సెర్చ్ టీంలు, 25 స్టేటిక్ టీంలుగా ఏర్పడి శనివారం పార్వతీపురం పట్టణంలోని పెద్ద రెల్లివీధి, ఇందిరా కాలనీలలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సోదాలలో 415 లీటర్ల నాటు సారా, 800 సారా పాకెట్లు స్వాధీనం చేసుకొని, 13మందిపై 6 కేసులు నమోదు చేశారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంటు బ్యూరో ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా జామి, కొత్తవలస, ఆంధ్రా, పార్వతీపురం టౌన్ పోలీసు స్టేషన్ల పరిధిలలో దాడులు నిర్వహించి 73 క్వార్టరు బాటిల్లు మద్యం అక్రమ నిల్వలు, రూ. 10,000/-లు విలువ చేసే ఖైనీ గుట్కా నిల్వలు పట్టుకొన్నట్లుగా ఎస్ఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్. శ్రీదేవీరావు తే.13-06-2020నాడు తెలిపారు. విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి ఆదేశాలతో ఎస్ఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్.శ్రీదేవీరావు ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు, ఎస్.ఈ.బి సిబ్బందితో దాడులు నిర్వహించినట్లుగా ఎస్ఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్. శ్రీదేవీరావు తెలిపారు. పార్వతీపురం ఇన్‌చార్జ్ డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంతో మరియు స్థానిక పోలీసులు, ఎస్ఈబి అధికారులు, సిబ్బందితో 15 సెర్చ్ టీంలు, 25 స్టేటిక్ టీంలుగా ఏర్పడి పార్వతీపురం పట్టణంలోని పెద్ద రెల్లివీధి, ఇందిరా కాలనీలలో కార్డెన్ సెర్చ్ నిర్వహించి 415 లీటర్ల నాటు సారా, 800 సారా పాకెట్లు స్వాధీనం చేసుకొని, 13 మందిపై 6 కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు. ఆంధ్రా పి.ఎస్ పరిధిలో బెల్టుషాపు పై దాడి చేసి 50 క్వార్టరు బాటిల్లు అక్రమ మద్యం నిల్వాలు స్వాధీనం చేసుకొని, ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు జామి పి.ఎస్ పరిధిలో 06 క్వార్టరు బాటిల్లు మద్యం ఒక వ్యక్తి నుండి స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు. కొత్తవలస పి.ఎస్ పరిధిలో 12 క్వార్టరు బాటిల్లు మద్యం ఒక వ్యక్తి నుండి స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు. పార్వతీపురం టౌన్ పి.ఎస్ పరిధిలో 05 క్వార్టరు బాటిల్లు మద్యం ఒక వ్యక్తి నుండి స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు మరియు పరుశురాంపురం గ్రామంలో రూ. 10,000/-లు విలువ చేసే ఖైనీ, గుట్కా నిల్వలు స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినారు.ఈ దాడుల్లో ఎస్ఈబి అధికారులు, సిబ్బంది మరియు స్థానిక పోలీసులు, పాల్గన్నారని ఎస్ఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్. శ్రీదేవీరావు తెలిపారు.



# 51వవార్డు సమస్యలపై తగు చర్యలు తీసుకోవాలని వినతి



మాధవధార : 51వ వార్డు పరిధిలో ఉన్న రాజీవ్ నగర్ లో శనివారం వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి వెంకట రమణ కాలనీ వీధులలో పేరుకుపోయిన చెత్తను, రోడ్లకు ఇబ్బందిగా ఉన్న డెబ్రిస్ శుభ్రం చేసే దిశగా పారిశుద్ధ్య కార్మికులను శానిటరీ ఆఫీసర్ దృష్టికి తీసుకుని వెళ్లి ఆ పనులను చేయిస్తాను అని చెప్పటం జరిగింది.

అలాగే ఈ వర్షాకాలం నేపథ్యంలో ఆ వీధుల్లో గల పెద్దగా ఉన్న చెట్ల వల్ల విద్యుత్ అంతరాయం కలగకుండా ఉండేలాగా తగు చర్యలు తీసుకోవాలని మన కార్పొరేటర్ అభ్యర్థి దృష్టికి తీసుకురావడం జరిగింది.

ఈ క్రమంలో ఆయన అసోసియేషన్ వారికి ఏమేమి ఇబ్బందులు ఉన్నాయో అన్ని ఒక వినతి రూపంలో లో ఇస్తే అవన్నీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు దృష్టికి తీసుకొని వెళ్ళి ఆ పనులను పూర్తి చేసే విధంగా చూస్తా అని చెప్పటం జరిగిందన్నారు.

## అరుంధతి, వశిష్ఠ పథకాల ద్వారా 100 మంది లబ్ధిదారులకు 50 లక్షలు రుణాలు మంజూరు

విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీ నుండి అరుంధతి, వశిష్ఠ పథకాల ద్వారా 100 మంది లబ్దిదారులకు 50 లక్షలు రుణాలు మంజూరు చేసినట్లు సొసైటీ ముఖ్య కార్య నిర్వహణాధికారి జి. నగసాయి తెలిపారు. ఈ ఋణాలను వి.ఎం.ఆర్.డి.ఏ. చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు చేతుల మీదుగా పంచడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కె.నరసింహ మూర్తి, కావురు చరణ్ కుమార్, టేకుమళ్ల అరుణ్ కుమార్, నండూరి సుబ్రహ్మణ్యం, రామభద్రుడు, పి.ఎల్. కె. మూర్తి, హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు. ఋణాలు దరఖాస్తు చేసు కోవడానికి బ్రాంచ్ మేనేజర్ కామేష్ గారిని 0891-2561655, 9100921655 నంబర్లలో సంప్రదించవచ్చు.



# కరోనా నియంత్రణకు పటిష్ట చర్యలు



శ్రీకాకుళం : కరోనా నియంత్రణకు పటిష్టమైన చర్యలు అవసరమని కలెక్టర్ జె.నివాస్ అన్నారు. శ్రీకాకుళంలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కొవిడ్-19 ప్రత్యేక అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. అధికారులంతా సమన్వయంతో పని చేయాలన్నారు. వలస కార్మికులు జిల్లాకు వస్తున్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చినవారి వివరాలు కచ్చితంగా నమోదు చేయాలని చెప్పారు. ప్రత్యేక అధికారులంతా బాధితుల ఐడీ, కాంటాక్టులను తెలుసుకుని నమూనాలు సేకరించాలని చెప్పారు. హెూం క్వారంటైన్‌లో ఉన్నవారిపై నిఘా ఉంచాలని ఆదేశించారు. జేసీ సుమిత్‌కుమార్, ఐడీడీఏ పీవో సీహెచ్.శ్రీధర్, సహాయ కలెక్టర్ నవీన్, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.చెంచయ్య, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎ.కృష్ణమూర్తి, డీసీహెచ్ఎస్ బొడ్డేపల్లి సూర్యారావు, జిల్లా పరిషత్తు సీఈవో చక్రధర్, విపత్తుల విభాగం అధికారి నగేష్, కొవిడ్ ప్రత్యేకాధికారి జి.శ్రీనివాస్, శాంతి, జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బగాది జగన్నాథరావు, ప్రజా రవాణ డిపో మేనేజర్ ఎం.ప్రవీణ, పలువురు వైద్యాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

వివరాలు సేకరించండి

రణస్థలం : కంటైన్మెంట్ జోన్ల నుంచి వచ్చే వారందరినీ క్వారెంటైన్‌కు పంపాలని జిల్లా కలెక్టరు జె.నివాస్ పేర్కొన్నారు.పైడిభీమవరం తనిఖీ కేంద్రం, నమూనా సేకరణ కేంద్రాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా అధికారుకు పలు సూచనలిచ్చారు. దిల్లీ, మహారాష్ట్ర, తమిళనాడు, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి వచ్చే వారందరినీ తప్పనిసరిగా క్వారెంటైన్‌కు పంపాలన్నారు. ఇతర రాష్ట్రాలు, రాష్ట్రంలో కంటైన్మెంట్ జోన్ల నుంచి వచ్చే వారందరి నుంచి నమూనాలు సేకరించి వారి సమగ్ర వివరాలు తీసుకోవాలని సూచించారు.

# నిర్లక్ష్యానికి మూల్యం తప్పదా...?

## - పెరుగుతున్న కరోనా బాధితులు..... ఆందోళనలో స్థానికులు.....

## - అధికారుల నిర్లక్ష్యమే కారణమా......? లేక స్థానికుల అవగాహన లోపమా...?

గాజువాక: 'ఎంకిపెళ్ళి సుబ్బు చావుకొచ్చినట్లు' ఎక్కడో చైనాలోని వ్యూహన్ పట్టణంలో గత ఏడాది పుట్టిన కరోనా (కోవిడ్ -19) నేడు ప్రపంచదేశాలనే కాదు, భారతదేశంలోని మారుమూల ప్రాంతలను సైతం గడగడలాడిస్తు, ప్రాణాలను హరిస్తుంది కరోనా మహమ్మారి. తొలిదశలో ఒకటి, అర కేసులు నమోదైనా.... రానురాను అది నేడు తీవ్రరూపం దాల్చి తన విశ్వరూపాన్ని ప్రదర్శిస్తుంది. ఒకట్ల సంఖ్యలో ఉన్నది వేల సంఖ్యకు చేరింది. ఎంత జాగ్రత్తలు తీసుకున్న, ఎన్ని నిబంధనలు పాటిస్తున్న మనలోని కొంత మంది నిర్లక్ష్యం, అవగాహన రాహిత్యం వలన అది చిన్న, పెద్ద, ముసలి అనే తేడా లేకుండా కనీస లక్ష్యణాలు కూడా కనబడకుండా ప్రవేశించి మానవ మనుగడనే ప్రశ్నార్ధకంలో పడేసింది. ఇంత తీవ్రరూపం దాల్చిన కరోనా నియంత్రణలో నిర్మూలించ వలసిన కొంతమంది అధికారులు నిర్లక్ష్యమే ఇంత దారుణానికి కారణమా అనే ప్రశ్న తలెత్తుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలను పక్కకు నెట్టి తూతూ మంత్రంగా కొంతమంది అధికారులు తీసుకుంటున్న నిర్ణయాలు నేటి దుస్థితికి కారణంగా ప్రచారం జోరుగా సాగుతుంది. అవగాహన కార్యక్రమాలు, అమలు చేస్తున్న నిబంధనలు పూర్తి స్థాయిలో ప్రజలకు చేరువ కాక లేకపోవడం వలనే కరోనా వృద్ధికి అవకాశం ఏర్పడిందనే భావన చాలా మంది మదిలో తొలుస్తున్న ప్రశ్న. ఇందుకు గతంలో సాక్షాత్తు మంత్రులే, కాకుండా ప్రజా ప్రతినిదులు సైతం తమ లబ్దికోసం కార్యక్రమాలను నిర్వహించి ప్రజలను ఈ స్థితికి చేర్చారనే అపవాదు లేకపోలేదు. 'చేతులు కాలాక ఆకులు పట్టుకున్న సంధం' గా ఇప్పుడు హడావిడి చేసినా... ఫలితం దక్కుతుందా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ పాపంలో ఒక్క అధికారులే కాదు... ప్రజలు భాగస్వామ్యమే అనే వాదన లేకపోలేదు. అధికారులు చెప్పిన మాటలు పెడచెవిన పెట్టి, నేను బాగున్నాను. నాకేం కాదు అన్న నిర్లక్ష్యంతో తనతోపాటు తన కుటుంబానికి చేటు చెచ్చుకున్నారు. కరోన వచ్చిన తొలినాళ్ళలో కనీసం చికిత్సకి అవకాశం, ఆసుపత్రులు అందుబాటులో ఉండేవి, ఇప్పుడు కేసులు ముదరడంతో ఏకంగా ఇంటినే ఆసుపత్రిని చేసుకునే దుస్థితి నెలకొంది. ఏ క్షణం ఎవరికి ఆ మహ్మమారి చోకుతుందో, ఎవరి ప్రాణాలమీదకు వస్తుందో అనే భయం ప్రజలలో నెలకొంది. కేసులు అరుదుగా ఉన్నప్పుడు కంటోన్మెంట్( రెడ్‌జోన్)లు అక్కడక్కడ వుండేవి, నిన్నటి దాకా నియోజకవర్గంలో ఉండేవి, ఇప్పుడు వార్డులేకాదు ఏకంగా వీధులే రెడ్‌జోన్ లుగా ప్రకటించే పరిస్థితి నెలకొంది. దీంతో ప్రజా జీవనం పూర్తిగా స్థంభించిపోయిది. ఏది కావాలన్నా బయటికి వెళ్ళలేని పరిస్థితి, ఆకలితో కడుపు కాల్చుకునే దుస్థితి. ఒక ప్రక్క పనులులేక, ఆర్థికంగా చితికిన బ్రతుకులు, మరోప్రక్క వ్యాధి వస్తుందో అని భయం వెరసి ప్రజలు బ్రతికుండికూడా చచ్చినవారితో సమానంగా బ్రతుకు వెళ్ళదీసే పరిస్థితి దాపురించింది. గతంలో కొంతమంది సేవా సంస్థలు బియ్యం, కాయకూరలు పంపిణీ చేసేవారు దీంతో మద్యతరగతి వాళ్ళకు కొంత ఊరతగా ఉండేది. నేడు అదీ కనబడక కళ్ళల్లో ఒత్తులు వేసుకొని చూస్తున్నారు. ఇది ఇలా కొనసాగితే మద్యతరగతి, దిగువస్థాయివాళ్ళ "ఆకలి చావుల కేకలు"కరోనాకంటే భయంకరంగా వినబడే అవకాశం లేకపోలేదనేది విశ్లేషకుల అభిప్రాయం. ఇప్పటికైనా మనం మారుదాం, మన తోటి వారిని మార్చుదాం, అవగాహన కల్గించుకుందాం, అవగాహన కల్పిద్దాం, కేంధ్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలు పాటిద్దాం....కరోనాని సమ్మూలనంగా పారద్రోలుదాం అన్న ప్రతిజ్ఞ చేయకుంటే భారీ మూల్యం చెల్లించకమానదనేది పెద్దల మాట. లేదంటే నిన్న వాళ్ళు.....నేడు మన ప్రక్కింటివాళ్ళు....రేపు మనం కరోనాకి బలికాక తప్పదు ఇది జగమెరిగిన సత్యం.

# సురక్షిత రక్తదానం ప్రాణాలను కాపాడుతుంది




కాకినాడ : ప్రపంచ రక్త దాత దినం పురస్కారించుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి వారి కార్యాలయములో డ్రా. ఎం. మల్లికార్జున్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి మరియు డ్రా. ఆర్. రమేష్, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి (ఎయిడ్స్ & లెప్రసీ) వారిచే రక్త సేకరణపై కరపత్రమును జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి వారి కార్యాలయములో విడుదల చేసినారు. అలాగే జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం నినాదం తో "సురక్షిత రక్తదానం ప్రాణాలను కాపాడుతుంది" ప్రతీ ఒక్కరు రక్తదానము సంవత్సరము నకు మూడు సార్లు ఇచ్చే విధముగా ప్రజలలో అవగాహన పెంచాలి, అలాగే జిల్లా లో ఉన్న అన్ని రక్తనిధి కేంద్రములలో రక్త నిల్వలను పెంచాలి అని చెప్పినారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన 8 ప్రధాన ప్రజా ఆరోగ్య కార్యక్రమాలలో ప్రపంచ రక్త దాత దినోత్సవం ఒకటి కావడం విశేషము. ప్రపంచ రక్త దాత దినోత్సవమును రక్తములోని వివిధ గ్రూపులను కనుగొన్న నోబెల్ అవార్డు గ్రహీత మరియు శాస్త్రవేత్త శ్రీ కార్ల్ ల్యాండ్ స్టైనర్ గారి పుట్టిన రోజున ప్రపంచ రక్త దాత దినోత్సవ కార్యక్రమముగా నిర్వహించడం జరుగుతుంది.

ప్రపంచ రక్త దాత దినోత్సవము ప్రతీ సంవత్సరము జూన్ 14వ తేదీన నిర్వహించడం జరుగుతుంది. మొట్టమొదటి 2004 వ సంవత్సరములో దీనిని ప్రారంభించారు. రక్తదానము పై అవగాహన్ పెంపొందించటం, సురక్షిత రక్త మార్పిడి వల్ల కలిగే లాభాలను తెలియజేయటం, స్వచ్ఛంద రక్త దాతలను, ప్రాణదాతలను సత్కరించటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

ఈ కార్యక్రమములో జి. ఆదిలింగం,

జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్,


జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణా విభాగం సిబ్బంది, శ్రీ. మూర్తి, డిప్యూటీ డెమో, రక్తదానము పై అవగాహన కలిగి ఉండటం, ప్రతీ ఒక్కరికి రక్తదానం పై అగగాహన కల్పించాలని కోరారు. అలాగే జిల్లలో ఉన్న రక్త అవసరతను, తలసేమియా, భాదితుల అవసరతను ప్రతీ ఒక్కరికి తెలియజేయడం ద్వారా రక్తదానాన్ని ప్రోత్సహించాలని కోరారు.

## న్యాయం చేయాలంటూ అర్చకుల వినతి

శ్రీకాకుళం : జిల్లాలో 340 మంది అర్చకులకు కరోనా భృతి అందలేదని, అర్చకులను ఆదుకోవాలని ఆలిండియా బ్రాహ్మణ ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు వీవీఎస్ ప్రకాష్ కోరారు.వైకాపా కార్యాలయంలో వైకాపా జిల్లా అధ్య క్షురాలు కిల్లి కృపారాణిని కలిసి వినతిపత్రం అందజేశారు.

# మోడల్ ప్రాజెక్టు రూపకల్పన పక్కాగా రూపొందించాలి

## వ్యవసాయ శాఖ కమిషనరు హనుమంతు అరుణ్ కుమార్



శ్రీకాకుళం : మోడల్ ప్రాజెక్టు రూపకల్పన పక్కాగా రూపొందించాలి రూపొందించాలని వ్యవసాయ శాఖ కమీషనరు హనుమంతు అరుణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో (ఎ.పి.ఐ.ఐ.ఎ.టి.పి) ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ ఇరిగేషన్ అండ్ అగ్రికల్చర్ ట్రాన్స్ పోర్టేషన్ ప్రాజెక్టు పథకం అమలుపై వ్యవసాయ, అనుబంధ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, ఆదర్శ రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనరు మాట్లాడుతూ, రైతులు అధిక ఆదాయాన్ని పెంపొందించుకోవాలని, ముఖ్యంగా వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలనేది ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఆశయమన్నారు. ఎ.పి.ఐ.ఐ. ఎ.టి.పి. పథకాన్ని అయిదు జిల్లాలలో అమలు చేస్తున్నారని, ఇందులో శ్రీకాకుళం జిల్లా వుండడం హర్షదాయకమని అన్నారు. జిల్లాలోని 20 మండలాలలో ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా 66 గ్రామాలలోని 93 చెరువులను అభివృద్ధి చేపట్టనున్నారని తెలిపారు. ఆ యా చెరువుల పరిధిలో ఉత్పాదకత పెంచే మార్గాలను, పంటల మార్పిడి విధానాలు, విలువల జోడింపులు అమలు చేయనున్నట్లు తెలిపారు. కస్టమ్ హైరింగ్ కేంద్రాల ద్వారా యాంత్రీకరణ పరికరాలను రైతులకు అందుబాటులో వుంచి రైతులకు ఖర్చు తగ్గించే ప్రయత్నం చేప'ట్టాలన్నారు. చెరువులను లోతు చేయడం, మదుములలో సిల్ట్ తీయడం, మరమ్మత్తులు చేయడం, చెరువు గట్లను బలంగా నిర్మించడం (%ర్తీవఅస్త్రేష్ఠ్రవఅ%) చేయడం, వంటి అంశాల ద్వారా రైతులకు మేలు చేయడమే ఈ ప్రాజెక్టు వుద్దేశ్యమని తెలిపారు. వ్యవసాయ, అనుబంధ శాఖలతో పాటు స్వచ్ఛంద సంస్థలు , ఆదర్శ రైతులు అంతా సమన్వయంతో ప్రాజెక్టు అమలుపై నిర్ధిష్ట ప్రణాళికను తయారు చేయాలన్నారు. ఈ ప్రణాళిక ద్వారా రైతులు అధిక ఆదాయాన్ని పొందగలగాలన్నారు. రాష్ట్రానికే ఆదర్శవంతమైన ప్రణాళికతో జిల్లాను ముందంజలో వుంచే బాధ్యతతో పని చేయాలన్నారు. రైతు భరోసా కేంద్రాలను పటిష్టంగా ఏర్పాటు చేయాలన్నారు. 19 వ తేదీ నాటికి పూర్తి స్థాయిలో సౌకర్యాలు కలిగించాలన్నారు. ఈ కేంద్రాల ద్వారా విత్తనాల సరఫరా, మట్టి నమూనా పరీక్షలు జరగాలన్నారు. ఫెర్టిలైజర్లు ఈ కేంద్రాల ద్వారా రైతులకు అందజేయాలన్నారు. ఆర్.బి.కె. కేంద్రాలు హ్యాపీ కేంద్రాలుగా రూపొందాలన్నారు. శాస్త్రవేత్తలు సమావేశాలు నిర్వహించుకోవాలని, రైతుల సమస్యలు పరిష్కరించాలని తెలిపారు.

# చట్టం ముందు అందరూ సమానమే

- చట్టం అమలు చేస్తే బీసీ అంటూ రాజకీయం చేస్తారా ?
- ఏపీ టెక్నాలజీస్ మాజీ ఛైర్మన్ కొయ్య ప్రసాద్‌రెడ్డి
- అవినీతి రహిత పాలనలో తొలి అడుగు అచ్చెన్నాయుడు అరెస్ట్
- వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం



విశాఖపట్నం : అవినీతి కి పాల్పడిన మాజీ మంత్రి అచ్చెన్నాయుడు అరెస్ట్ ను అరెస్టు చేస్తే లోకేష్ చంద్రబాబు నాయుడు లు రాజకీయం చేస్తున్నారని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకుడు, ఏపీ టెక్నాలజీస్ మాజీ చైర్మన్ కొయ్య ప్రసాద్ రెడ్డి విమర్శించారు. పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చట్టబద్ధంగా జరిగిన అరెస్టుపై టిడిపి దుష్ప్రచారం చేయడం దారుణమని అన్నారు. అచ్చెన్నాయుడు ను అరెస్ట్ చేసినా నిమ్మడ గ్రామ ప్రజలు నిరసన తెలియజేయ లేదంటే అతనిపై ప్రజల్లో ఎంత ద్వేషం ఉందో అర్థమవుతుందని తెలిపారు. అచ్చెన్నాయుడు ఐదేళ్ల టిడిపి పాలనలో బీసీలకు ఏం చేశారని ప్రశ్నించారు. అచ్చెన్నాయుడు దోపిడీపై ఎంపీ రామ్మోహన్ నాయుడు గతంలో చంద్రబాబు నాయుడు కి ఫిర్యాదు చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర విభజన హామీలు అన్ని జిల్లాల్లో అమలు జరిగినా శ్రీకాకుళం జిల్లాలో మాత్రం అమలు కాలేదని అన్నారు. చంద్రబాబు నాయుడు తన అవినీతిని కప్పి పుచ్చుకోవడానికి ప్రజలను దృష్టి మరల్చి మాట్లాడుతున్నారన్నారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం మాట్లాడుతూ ఈఎస్ఐ స్కాం లో చంద్రబాబు నాయుడు, లోకేష్ ల వాటాలను బయట పెట్టాలని డిమాండ్ చేశారు. 'గడ్డి కుంభకోణంలో అప్పుడు బీహార్ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ ను అరెస్ట్ చేయలేదా? అవినీతి పరుడిని అరెస్టు చేస్తే బీసీ అంటూ రాజకీయం చేయడం ఏంటని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి అవినీతి రహిత పాలన కోసం చేస్తున్న తొలి అడుగే అచ్చెన్నాయుడు అరెస్ట్ అని చెప్పారు. ఇంకా టిడిపి మాజీ మంత్రులు బండారు సత్యనారాయణ, అయ్యన్నపాత్రుడు అక్రమాలు కూడా బయట పెట్టాలని ఆయన అన్నారు.

## నన్ను అరెస్టు చేసినా ఆశ్చర్యంలేదు : జేసీ

అనంతపురం: తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి అరెస్టుపై మాజీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి స్పందించారు. తన సోదరుడి అరెస్టు టీవీల ద్వారానే తెలిసిందని చెప్పారు. శనివారం మీడియాతో ఆయన మాట్లాడారు. జేసీ ప్రభాకర్‌రెడ్డికి ఇటీవల బైపాస్ సర్జరీ చేశారని.. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఉన్నాయని చెప్పారు. లారీల కొనుగోళ్లలో ఏం జరిగిందో తనకు తెలియదని.. కాకపోతే ఎన్‌వోసీ(నిరభ్యంతర పత్రం) ఇచ్చిన తర్వాత ఎవరైనా వాహనాలు నడుపుకొంటారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌కు ఎవరు ఎదురు తిరిగినా, ప్రశ్నించినా ఇలాంటి పరిస్థితులే ఎదురవుతాయని జేసీ వ్యాఖ్యానించారు. ఇవాళ తన సోదరుడిని అరెస్టు చేశారని.. రేపు తనను అరెస్టు చేసినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదన్నారు.

# తప్పు చేస్తే ఎవరైనా వదిలేది లేదు : పేర్ని



అమరావతి : అక్రమ కేసులు పెడుతున్నారంటూ తెదేపా నేతలు ఆరోపిస్తు న్నారని.. వాటిపై పూర్తి ఆధారాలతో చర్చకు సిద్ధమని మంత్రి పేర్ని నాని తెలిపారు. జేసీ ప్రభాకర్ రెడ్డి అరెస్టుపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో మంత్రి స్పందించారు. అశోక్ లేలాండ్ నుంచి బీఎస్-3 లారీ ఛాసిస్‌లను తుక్కు కింద కొన్నారని చెప్పారు. 2018లో నకిలీ దస్త్రాలతో 98 లారీల ఛాసిస్‌లు నాగాలాండ్ కోహిమాలో రిజిస్ట్రేషన్ చేయించినట్లు పేర్కొన్నారు. కోహిమా నుంచి ఎన్‌వోసీ తీసుకుని ఆంధ్రాకు తరలించారన్నారు. అనంతపురంలో 29, కర్నూలులో 3 లారీలకు రిజిస్ట్రేషన్ చేయించారన్నారు. లారీలను రిజిస్ట్రేషన్ చేయడమే ఒక తప్పు కాగా.. బస్సులుగా మార్చి తిప్పడం మరో తప్పన్నారు. జేసీ ట్రావెల్స్‌పై అక్రమాలకు సంబంధించి అన్ని ఆధారాలు ప్రభుత్వం వద్ద ఉన్నాయన్నారు. 90 వాహనాలకు నకిలీ బీమా పత్రాలు సృష్టించడమే కాకుండా నకిలీ ఎన్‌వోసీలు సృష్టించి మోసాలకు పాల్పడ్డారన్నారు. నకిలీ ఎన్‌వోసీలు సృష్టించినందుకే కేసులు నమోదు చేశామని.. లారీల నుంచి బస్సులుగా మార్చిన మూడు వాహనాలను సీజ్ చేసినట్లు వివరించారు. తప్పు చేసిన వారు ఎవరైనా వదిలి పెట్టేది లేదని మంత్రి స్పష్టం చేశారు.

# టీడీపీ అనవసరంగా రాద్ధాంతం చేస్తోంది..

### ప్రభుత్వ చీఫ్ విప్ గడికోట శ్రీకాంత్‌రెడ్డి



తాడేపల్లి: అవినీతిపై తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్ గడికోట శ్రీకాంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అక్రమాలను వెలికి తీస్తుంటే చంద్రబాబు నాయుడు ఎందుకు భయపడుతున్నారని ఆయన సూటిగా ప్రశ్నించారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో చీఫ్ విప్ శ్రీకాంత్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ... 'ప్రజల సొమ్ము ఒక్క రూపాయి కూడా వృధా కానివ్వనని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. రివర్స్ టెండరింగ్ ద్వారా రూ.2వేల కోట్లు ఆదా చేశారు. తప్పు చేసినవారే తప్పించుకునేందుకు ప్రయత్నిస్తుంటారు. మంత్రి హోదాలో ఒక కంపెనీకి కాంట్రాక్ట్‌లు ఇవ్వాలని అచ్చెన్నాయుడు సిఫార్సు చేశారు. ఇక ట్రావెల్స్ పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వ్యక్తులను అరెస్ట్ చేస్తే తెలుగుదేశం పార్టీ అనవసరంగా రాద్ధాంతం చేస్తోంది. అవినీతి పరులను అరెస్ట్ చేయొద్దని చంద్రబాబు చెప్పదలచుకున్నారా?. వారిపై చర్యలు తీసుకుంటుంటే బాబు కులప్రస్తావన తెస్తున్నారు. తన వంతు, తన కొడుకు వంతు వస్తుందని బాబుకు భయం పట్టుకుంది' అని వ్యాఖ్యానించారు.

# 100 ఏళ్ల క్రికెటర్ కన్నుమూత



ముంబయి: మాజీ ఫస్ట్‌క్లాస్ క్రికెటర్ వసంత్ రాయిజి(100) శనివారం ఉదయం కన్నుమూశారు. జనవరిలో క్రికెట్ దిగ్గజం సచిన్ తెండూల్కర్ చేతుల మీదుగా శతకోత్సవ పుట్టిన రోజు జరుపుకొన్న ఆయన దక్షిణ ముంబయిలోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. కుడిచేతి బ్యాట్స్‌మన్ అయిన ఈ మాజీ క్రికెటర్ 1940ల్లో తొమ్మిది ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు ఆడారు. మొత్తం 277 పరుగులు చేయగా, 68 పరుగులతో అత్యధిక వ్యక్తిగత స్కోర్ నమోదు చేశారు. ఇక దక్షిణ బాంబేలోని జింఖానా మైదానంలో టీమ్ఇండియా తొలి టెస్టు ఆడినప్పుడు రాయిజీ వయసు 13 ఏళ్ల. దీంతో అతను జీవితకాలంలో మొత్తం టీమ్ఇండియా ప్రాయాణాన్ని చూశారు. 1939లో క్రికెట్ క్లబ్ ఆఫ్ ఇండియా(సీసీఐ) తరపున ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన వసంత్ రాయిజీ సెంట్రల్ ప్రావిన్సెస్, బెరార్ జట్లపై ఆడారు.

# రాబోయే రోజుల్లో అధునాతన వెజిటబుల్, నాన్ వెజిటబుల్ మార్కెట్ల రూపకల్పన



పెద్దాపురం : మత్స్య శాఖా మంత్రి మోపిదేవి వెంకటరమణ. రాష్ట్రంలో రాబోయే రోజుల్లో వెజిటబుల్, నాన్ వెజిటబుల్ మార్కెట్లను అధునాతన మార్కెట్లుగా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం రూపకల్పన చేస్తుందని మత్స్యశాఖ మంత్రి మోపిదేవి వెంకటరమణ తెలిపారు. శుక్రవారం స్థానిక వారపు సంత మార్కెట్ లో మత్స్యశాఖ ఆధ్వర్యంలో రూ.78.68 లక్షల వ్యయంతో నిర్మించిన అధునాతన చేపల మార్కెట్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీతా విశ్వనాధ్, స్థానిక శాసనసభ్యులు నిమ్మకాయల చిన రాజప్ప, సామర్లకోట సొసైటీ అధ్యక్షులు దవులూరి దొరబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రజలకు పరిశుభ్రమైన శాఖా హారం, మాంసాహారం అందించ డానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మార్కెట్ లలో అధునాతనంగా అన్ని ఏర్పాట్లు వుంటాయని తెలి పారు. ప్రజలకు మంచి పాలన అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయ మని, అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తు న్నారని తెలిపారు. పెద్దా పురంలో రూ.78.68 లక్షలతో నిర్మించిన అధునాతన చేపల మార్కెట్ అమ్మకందా రునికి, కొనుగోలుదారునికి ఎంతో సౌకర్యంగా నిర్మాణం చేశారని, దీనిని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. అనంతరం మండలంలోని వడ్లమూరు గ్రామంలో అందరికీ ఇళ్ల స్థలాల లేఅవుట్ లను మంత్రి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎస్.మల్లిబాబు, మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ (ఇంచార్జి) ఎన్. శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరెక్టర్ జి.వెంక టేశ్వరరావు, పెద్దాపురం అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫిషరీష్ కె.శ్రీరామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ జి.శేఖర్,ఆర్ బి ఎఫ్ఎ పిడి విజయ్ కుమార్, డిఇ అంబటి సూర్య ప్రకాష్ రావు, తహశీల్దార్ బి.శ్రీదేవి, ప్రజా ప్రతినిధులు, మత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ శ్రేయస్సు కోసం సంక్షేమ కార్యక్రమాలు

### వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్



మద్దిలపాలెం : గ్రేటర్ విశాఖ 21 వార్డ్ పరిధిలో గల సుమారుగా 54 పద్మశాలిల కుటుంబాలకు ఒక కందిపప్పు ను, మాస్క్ లను వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ అందజేశారు. ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి నిరంతరం సమాజ శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి జన హృదయ నేత ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కరోనా వ్యాప్తి ని నివారణకు ప్రజలు తప్పనిసరి గా మాస్క్ లు ,సానిటైజేర్ లు వాడాలని తెలిపారు.

రోజు రోజుకూ కరోనా విజృంభిస్తున్న సమయంలో వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ, ప్రభుత్వ సూచనలు, సలహాలు ను తప్పనిసరిగా పాటించాలని తెలియజేశారు. కార్యక్రమంలో పద్మశాలి నాయకులు బొజ్జ అప్పలరాజు, సిద్ధినాతి రామారావు, గెడ్డం రామారావు, పప్పు అప్పలరాజు, పప్పు వెంకటరమణ, రాజబాబు, సత్తిబాబు, వార్డ్ వివిధ అనుబంధ సంఘాల నాయకులు, అధ్యక్షులు ,కార్యకర్తలు, నాయకులు, పాల్గొన్నారు.

# యోగా అంటే...




మానవుడు స్థిర చిత్తుడై. ఆరోగ్యం గా వుండడం కోసం.యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధి.. ఈ 8 అష్టాంగ యోగములు.

యోజ్యతే ఇతి యోగః

మనసుని ప్రశాంతముగా ఉంచుకుని, ఆత్మశక్తిని అభివృద్ధి పరిచేదే యోగా. యోగా లో ఒక్కో ఆసనానికి ఒక్కో ప్రాముఖ్యత ఉంది.ఆసనాలు వెయ్యడం వలన శారీరక దారుఢ్యం శక్తి పెరుగుతుంది ప్రాణాయామం చెయ్యడం వలన ఊపిరితిత్తుల పనితీరు మెరుగవుతుంది.

జూన్ 21 వ తేదీ ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా మహిళా క్లబ్ మాధవధార వాళ్ళు ఉచిత యోగా శిక్షణా తరగతులు జూమ్ అప్ ద్వారా ప్రారంభించారు. విజయవంతం చేయడానికి యోగా గురువులు ముందుకు వచ్చి. వివిధ రకాల అసనాలను వేసి సభ్యులకు అభ్యాసం చేయించారు. ముందుగా వారికి మా ధన్యవాదాలు అభినందనలు...

మహిళా వాకర్స్ క్లబ్ మాధవధార అధ్యక్ష, కార్యదర్శులు ఐ.ఇందిరాదేవి, డి. శీరిష, జిల్లా 101 సమన్వకర్త కె. మాధవి.




**హస్తపాదాసనం :** ఈ ఆసనం వలన పాదాలు, పొట్ట నడుము చేతులు అన్ని భాగాలకు రక్త సరఫరా బాగా జరిగి అన్ని భాగాలు శక్తి ని పుంజుకుంటాయి. హెర్నియా ఉన్నవారు చేస్తే చక్కని ఫలితం ఉంటుంది. జటరాగ్ని ని ఎక్కువ చేస్తుంది. నాభి దాని స్థితిలో ఉంచుతుంది. - యం. శేషుమణి.




**అర్ధమశ్చీంద్ర ఆసనం :** ఈ ఆసనం చేస్తుంటే పచ్చకామెర్ల వ్యాధి నివారిస్తుంది.. మధుమేహ వ్యాధి నుండి బయట పడడానికి బాగా ఉపకరిస్తుంది. వెన్నెముక గట్టిపడుతుంది. పట్టు తప్పిన వెన్నుపూసలను సవరిస్తుం ది. వయసు పెరుగుతున్నా యవ్వనంగా ఉన్నట్లు కనబడతారు. పొట్ట పెరగకున్నాఅరికడుతుంది. - శ్రీలక్ష్మి



**గోముఖాసనం :** గోముఖాసనం సాధన చేస్తూవుంటే శరీరం లావుగా ఉండేవారు సన్నబడతారు. ప్రాణవాయువు బాగా అందుతుంది. కీళ్ల నొప్పులు తగ్గిపోతాయి. చేతులు లిభుజాలు బల పడతాయి. వీపు వంగిపోకున్నాలి నిటారుగా ఉంటుంది. చేతివేళ్ళ కీళ్లు. మణికట్టు మోచేతులు భుజాలు పాదాల వెళ్ల కింద కీళ్ల,మడమలు మోకాళ్ళు మొదలైనవి బాగా బలపడి ఎంతో శక్తి సామర్థ్యాలను పెంచుకోవచ్చు.. - హిమబిందురెడ్డి:



**అర్ధచక్రాసనం :** వెన్నుపూసను బాగా సాగదీ యుటవలన వెన్నుపూసలు స్దాన భ్రంశం చెందదు. వెన్నుపూస నాడులు ముఖ్యం గా సింపతేటిక్ మరియు పారా సింపతిటిక్ నాడులను ఉత్తేజం చేయును.ఇతర ఆసనముల కన్నా ఈ ఆసనం లో నడుము ఎక్కువగా వంచుట వలన పొట్ట కందరములు అంతరంగ అవయవములు బాగా పనిచేసి తత్సంబంద వ్యాధులను తొలగించుటకు సహకరిం చును.. - దుర్గా మాధవి

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com